E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ    డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 127 (కాంప్లిమెంటరీ కాపీ) 5-3 - 2024 పేజీలు : 12

Digital Edition




## నా జీవితం తెరిచిన పుస్తకం..
## ప్రజలే నా కుటుంబం


ఆదిలాబాద్: ఆశ్రిత పక్షపాతం, అవినీతికి సంబంధించి విపక్ష 'ఇండియా' కూటమిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజానీకం తన కుటుంబమని, తన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్‌లో మోదీ సోమవారంనాడు ప్రసంగిస్తూ, 'ఇండి' కూటమిలో అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు వేళ్లూనుకున్నాయని, అందువల్లనే నెర్వస్‌తో ఉన్నారని విమర్శించారు. పరివార్‌వాద్ గురించి తాను ప్రశ్నించినప్పుడల్లా వారు మోదీకి కుటుంబ లేదంటూ మాట్లాడుతుంటారని కౌంటర్ ఇచ్చారు. వివరాలు 2లో



## సూపర్? స్ట్రాంగ్? : అంగన్వాడీలు మరింత బలోపేతం: రేవంత్

అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

పౌష్టికాహార లోపం, రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్లు ఎన్హెచ్ఎఫ్ఎస్ వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సింది పోయి, దిగజారటం సరైంది కాదని ముఖ్యమంత్రి అన్నారు. వివరాలు 2లో



## ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలోని ముఖ్యనేతలతో కేసీఆర్ సమావేశం

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరు కాకపోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ

నిన్న సీఎం రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా కలిసిన ఎమ్మెల్యే

తెలంగాణ భవన్‌లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలోని ముఖ్యనేత లతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గైర్హాజరయ్యారు. వివరాలు 2లో



## ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

ఖమ్మం జిల్లా: త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి(భద్రాద్రి రాములవారి సన్నిధిలో ప్రారంభిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితెలిపారు. సోమవారం నాడు సత్తుపల్లిలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలు ఆశించిన మేరకు పరిపాలన సాగిస్తున్నామని చెప్పారు. పేదవాడికి తోడు నీడగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వివరాలు 2లో



## కేసీఆర్ పార్టీది గత చరిత్ర : భవిష్యత్ బీజేపీదే : కిషన్ రెడ్డి

ఆదిలాబాద్ : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని.. కేసీఆర్‌ది నిన్నటి పార్టీ అని ఎద్దేవా చేశారు కేంద్రమంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి. పదేళ్ల కుటుంబ, అవినీతి పాలనను కేసీఆర్ తెలంగాణ ప్రజలపై రుద్దారని ఆరోపించారు. ఆదిలాబాద్ లో సోమవారం జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో ఆయన ప్రసంగిస్తూ%ొా% అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తిరస్కరించారని అన్నారు. వివరాలు 2లో



## రాష్ట్ర అభివృద్ధికి మోడీ సహకరించాలి: రేవంత్ రెడ్డి

గుజరాత్‌లా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పెద్దన్నలా ప్రధాని మోడీ సహకరించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీకి సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మోడీ పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వివరాలు 2లో

## పాలు ఉన్న చోట సంపద..
## డిప్యూటీ సీఎం భట్టి..

హైదరాబాద్ : రాష్ట్రంలో డెయిరీ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో నేడు జరిగిన 50వ పాడిపరిశ్రమ సదస్సు-2024ను జ్యోతి ప్రజ్వలన చేసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి ప్రారంభించారు. వివరాలు 2లో



## సూపర్? స్ట్రాంగ్? :

# అంగన్వాడీలు మరింత బలోపేతం: రేవంత్

అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌష్టికాహార లోపం, రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్లు ఎన్హెచ్ఎఫ్ఎస్ వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సింది పోయి, దిగజారటం సరైంది కాదని ముఖ్యమంత్రి అన్నారు.

**అంగన్వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్:**

అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్ఠికాహారం అసలైన లబ్ధిదారులకు అందుతుందా.. లేదా పక్కాగా అధికారులు పర్యవేక్షించాలని సీఎం సూచించారు. కేవలం రికార్డుల్లో రాసుకొని పౌష్ఠికాహారం దుర్వినియోగం జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బయో మెట్రిక్ అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 వేల అంగన్ వాడీ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు, వాటి పరిధిలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడిటింగ్ వీలుండేలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని చెప్పారు.

**పౌష్టికాహారం అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు:**

జీహెచ్ఎంసీ పరిధిలో జనాభాకు సరిపడే అంగన్వాడీ కేంద్రాలు లేనందున, మొబైల్ అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సీఎం సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవం నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే శానిటరీ నాప్కిన్స్ వినియోగంపై బాలికలకు అవగాహన కల్పించి, నాప్కిన్స్ పంపిణీ చేయాలని చర్చ జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో శానిటరీ నాప్కిన్స్ తయారీ చేయించాలని, అందుకు అవసరమైన యూనిట్లు నెలకొల్పాలని ఆదేశించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు.

**అద్దె భవనాల్లో అంగన్ వాడీ కేంద్రాలు**

రాష్ట్రంలో ఉన్న వాటిలో ఇప్పటికే 12315 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటికి సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్వాడీ భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు. చూడగానే ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు. మాతా, శిశు సంక్షేమం ఉట్టిపడే చిత్రాలు, ఆకర్షించే రంగులతో ఈ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అవసరమైతే ఆరేండ్ల లోపు చిన్నారులకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ను అంగన్వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం సూచించారు.

**దివ్యాంగులకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు**

దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. చట్ట ప్రకారం ఉద్యోగాల్లో 4 శాతం, విద్యావకాశాల్లో 5 శాతం, అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలు సిద్ధం చేసి పంపించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ట్రాన్స్? జెండర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్లోనే వారికి చికిత్సలు చేస్తున్నారనే చర్చ జరిగింది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్ అన్నిట్లో ట్రాన్స్? జెండర్లకు వైద్య చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ పథకాలన్నీ వారికి వర్తించేలా, వారికి సరైన అవకాశాలు కల్పించేందుకు, సంక్షేమానికి వీలుగా ప్రత్యేక విధానాన్ని తయారు చేయాల్సి ఉందని అన్నారు.

# నా జీవితం తెరిచిన పుస్తకం.. ప్రజలే నా కుటుంబం

ఆదిలాబాద్: ఆశ్రిత పక్షపాతం, అవినీతికి సంబంధించి విపక్ష 'ఇండియా' కూటమిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజానీకం తన కుటుంబమని, తన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్లో మోదీ సోమవారంనాడు ప్రసంగిస్తూ, 'ఇండి' కూటమిలో అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు వేళ్లూనుకున్నాయని, అందువల్లనే నెర్వస్తో ఉన్నారని విమర్శించారు. పరివార్వాద్ గురించి తాను ప్రశ్నించినప్పుడల్లా వారు మోదీకి కుటుంబ లేదంటూ మాట్లాడుతుంటారని కౌంటర్ ఇచ్చారు.

## ఛానల్ ఫాలో అవ్వండి

"నా జీవితం తెరిచిన పుస్తకం. 140 కోట్ల మంది ప్రజలు నా కుటుంబం. ఈరోజు కోట్లాది మంది ఆడ కూతుళ్లు, తల్లులు, సోదరీమణులు నా కుటుంబ సభ్యుల్లో ఉన్నారు. ప్రతి పేద వ్యక్తి నా కుటుంబం వ్యక్తే. ఎవరూ లేరనుకున్న వారికి మోదీ ఉన్నాడు. మోదీ వారి మనిషి" అని అన్నారు. ప్రజలందరికీ తన గురించి తెలుసునని, ప్రతి కదలికలను వారు గమినిస్తుంటారని చెప్పారు. ఒక్కోసారి అర్ధరాత్రి వరకూ పని చేస్తున్నప్పుడు ఆ వార్త బయటకు వస్తుందని, అంతగా శ్రమపడవద్దని, కొంత విశ్రాంతి తీసుకోమని కొందరు తనకు లేఖలు రాస్తుంటారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తన పోరాటం కొనసాగుతుందని అన్నారు.

"మేరా భారత్, మేరా పరివార్ అనే భావనతో నేను జీవిస్తుంటాను. నేను మీకోసం జీవిస్తున్నాను. మీ కోసం పోరాడుతున్నాను. మీ కోసం పోరాడుతూనే ఉంటాను. దృఢ సంకల్పంతో మీ కలలు పండిస్తాను" అని మోదీ భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రస్తావిస్తూ, ఇప్పటి వరకూ వికసిత్ భారత్ యాక్షన్ ప్లాన్కు ఇప్పటి వరకూ 15 లక్షల మందికి పైగా సూచనలు చేశారని, ఈ ప్లాన్లో 3,75,000 యాక్టివ్ పార్టిసిపెంట్లు ఉన్నారని చెప్పారు. వికసిత్ భారత్ విజన్ కోసం ఇంతవరకూ 3,000కు పైగా సమావేశాలు జరిగాయన్నారు. గత 15 రోజుల్లో 2 ఐఐటీలు, 1 ఐఐఐటీ, 3 ఐఐఎంలు, 1 ఐఐఎస్, 5 ఎయిమ్స్లు ప్రాంరభించామన్నారు. రైతుల కోసం ప్రపంచంలోనే అతిపెద్ద స్టోరేజ్ స్కీమ్ ప్రారంభించామని చెప్పారు. 18,000 కోపరేటివ్లను కంప్యూటరైజ్ చేశామని తెలిపారు. 2,000 రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించడం, శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. గత 15 రోజుల్లోనే 1.5 లక్షల కోట్ల విలువైన ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్ ప్రాజెక్టులను జాతికి అంకితం చేశామన్నారు. ఈ జాబితా ఇంతటితో ఆగలేదని, ఆత్మనిర్భర్ భారత్కు ఈ 15 రోజులు మరింత బలాన్ని ఇచ్చాయన్నారు. సోమవారం ఉదయం ఆదిలాబాద్లో రూ.56,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిలో విద్యుత్, రైలు, రోడ్ రంగంలోని పలు ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

ఖమ్మం జిల్లా: త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్రెడ్డి(భద్రాద్రి రాములవారి సన్నిధిలో ప్రారంభిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితెలిపారు. సోమవారం నాడు సత్తుపల్లిలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలు ఆశించిన మేరకు పరిపాలన సాగిస్తున్నామని చెప్పారు. పేదవాడికి తోడు నీడగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రజలను సింగరేణి అధికారులు ఆదుకోవాలని చెప్పారు.

రెవిన్యూ సెక్టార్లో అవినీతికి పాల్పడకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా నియామకాలు చేపడతామని అన్నారు. ఇప్పటికే సుమారు 22 వేల ఉద్యోగాల ఇచ్చామని చెప్పారు. మెగా డీఎస్సీని ప్రకటించామని.. 11 వేల ఉద్యోగ నియామకాలను పార్లమెంట్ ఎన్నికల కోడ్కు ముందుగానే చేపడతామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పద్ధతులు మానుకోవాలని.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మంచిచేసేలా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ధరణి అప్లికేషన్లను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా మండల స్థాయిలో అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



# ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలోని ముఖ్యనేతలతో కేసీఆర్ సమావేశం

**భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరు కాకపోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ**

**నిన్న సీఎం రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా కలిసిన ఎమ్మెల్యే**

తెలంగాణ భవన్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలోని ముఖ్యనేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గైర్హాజరయ్యారు. ఆయన హాజరు కాకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు తావిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నుంచి తెల్లం వెంకట్రావు ఒక్కరే గెలిచారు. ఈయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలుమార్లు కలిశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన సమయంలోనే కాంగ్రెస్ నేతలను కలిశారు. నిన్న కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇప్పుడు కేసీఆర్ కీలక సమావేశానికి గైర్హాజరయ్యారు.

# పాలు ఉన్న చోట సంపద.. డిప్యూటీ సీఎం భట్టి..




హైదరాబాద్ : రాష్ట్రంలో డెయిరీ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో నేడు జరిగిన 50వ పాడిపరిశ్రమ సదస్సు-2024ను జ్యోతి ప్రజ్వలన చేసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. బడ్జెట్లో వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక నిధులు కేటాయించామన్నారు. పాడి రంగం అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. పాలు ఉన్న చోటే సంపద ఉంటుందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయంలో పాడి ఉత్పత్తి ఒక భాగం అన్నారు. పాలు పొంగించి శుభాలు పొందాలన్నారు.

పాలు ఉన్న చోట సంపద ఉంటుందని తెలిపారు. పాడి ఉత్పత్తి తెలంగాణ ప్రజలకు ఒక సంపద లాంటిదని.. తెలంగాణలో పాడి ఉత్పత్తికి ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం డెయిరీ పరిశ్రమ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. స్వయం సహాయక సంఘంలో ఉన్నమహిళలకు పాడి ఉత్పత్తిలో భాగస్వామ్యం చేయడానికి ఆర్థికంగా ప్రోత్సాహిస్తున్నామన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి నేతృత్వంలో దేశంలో హరిత, శ్వేత విప్లవానికి పునాదులు వేశారని గుర్తు చేశారు. వ్యవసాయం, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ఈ వార్షిక బడ్జెట్లో పెద్దపీట వేశామని గుర్తు చేశారు.. రీజినల్ రింగ్ రోడ్ %--% ఔటర్ రింగ్ రోడ్డు మధ్యన డెయిరీ ఇండస్ట్రీ క్లస్టర్స్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

# కేసీఆర్ పార్టీది గత చరిత్ర : భవిష్యత్ బీజేపీదే : కిషన్ రెడ్డి

ఆదిలాబాద్ : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని.. కేసీఆర్ది నిన్నటి పార్టీ అని ఎద్దేవా చేశారు కేంద్రమంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి. పదేళ్ల కుటుంబ, అవినీతి పాలనను కేసీఆర్ తెలంగాణ ప్రజలపై రుద్దారని ఆరోపించారు. ఆదిలాబాద్ లో సోమవారం జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో ఆయన ప్రసంగిస్తూ%ా% అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ను తిరస్కరించారని అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన రోడు మ్యాప్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తోందని ఫైర్ అయ్యారు. మూడవ సారి మోదీని ప్రధానిగా ఆశీర్వదించాలని కోరారు. పదేళ్లలో ప్రధాని దేశ ముఖ చిత్రాన్ని మార్చేశారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని 17 సీట్లలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్లో ఎంఐఎంను కూడా ఓడిద్దామని పిలుపునిచ్చారు.

# ఖమ్మం నుంచి నామా:మహబూబాబాద్ నుంచి కవిత మరోసారి పోటీ..





హైదరాబాద్: వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్ లోక్సభ నియోజకవర్గాల నేతలతో భారాస అధినేత కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామా నాగేశ్వరరావు, మాలోతు కవితకు మరోసారి అవకాశం కల్పించారు. ఇప్పటికే ఖమ్మం, మహబూబాబాద్ స్థానాలకు ఎంపిగా ఉన్న ఆ ఇద్దరు తిరిగి అదే స్థానాల నుంచి రంగంలోకి దిగనున్నారు..

## వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారు..

సోమవారం తెలంగాణ భవన్లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ ముఖ్యనేతల భేటీ జరిగింది. ఈ భేటీలో కేసీఆర్ స్వయంగా ఈ పేర్లను ప్రకటించారు. "వచ్చే ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ మనమే గెలుస్తున్నాం. ప్రభుత్వానికి ప్రతిపక్షం రుచి చూపిస్తాం. ఎవరూ అధైర్య పడొద్దు. కేడర్ కలిసికట్టుగా వచ్చే ఎన్నికల్లో పని చేయాలి..

..దళితబంధు ఎన్నికల కోసం తేలేదు. ఒక విజన్ కోసం తెచ్చాను. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. పార్టీని వీడి వెళ్ళే నేతలతో మనకు ఏం నష్టం లేదు. ఎన్టీఆర్కే రాజకీయాల్లో ఒడిదుడుకులు తప్పలేదు. మనమెంత!. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీగా ఉన్న టీడీపీ ఘోరంగా ఓడిపోయింది. తిరిగి మళ్లీ పుంజుకుంది. రాజకీయాల్లో ఒడిదుడుకులు వస్తాయి తట్టుకోవాలి. మనకు గ్రౌండ్ లో పరిస్థితి అనుకూలంగా ఉంది. నేతలు కలిసికట్టుగా పార్టీ అభ్యర్థులను గెలిపించాలి. ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావటం లేదు. ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది..

.. మనం ప్రజలకు చేయాల్సింది చేశాం. అయినా ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు. ప్రజలకు మన విలువ తెలుస్తుంది. రాబోయే రోజులు మనవే. ప్రభుత్వానికి పై వ్యతిరేకత అంశాలు మనం వెతుక్కోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వమే మనకు ఎజెండా ఇస్తుంది. వచ్చే రోజుల్లో వాళ్ళలో వాళ్ళే కొట్టుకుంటారు. కరీంనగర్ సభ తర్వాత ఖమ్మం లో మరో బహిరంగ సభ ఏర్పాటు చేద్దాం. ఒక్కో నియోజక వర్గానికి ముగ్గురు సమన్వయకర్తలు నియమించుకుందాం" అని ఆ సమీక్షలో కేసీఆర్ వ్యాఖ్యానించారు.

ఇక.. ఖమ్మం,మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జ్ గా పల్లా రాజేశ్వర్ రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర,బండి పార్థసారథి రెడ్డిలను నియమిస్తున్నట్లు తెలిపారాయన.



# రాష్ట్ర అభివృద్ధికి మోడీ సహకరించాలి: రేవంత్ రెడ్డి





గుజరాత్లా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పెద్దన్నలా ప్రధాని మోడీ సహకరించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీకి సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మోడీ పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘర్షణ పడితే ప్రజలకు నష్టమని.. స్టేట్, సెంట్రల్ గవర్నమెంట్ల మధ్య సామరస్యపూర్వక వాతావరణం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక తెలంగాణ సమస్యలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. పలు అంశాలపై కేంద్ర సానుకూలంగా నిర్ణయం తీసుకుందన్నారు.

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని.. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు పోతామని స్పష్టం చేశారు. హైదరాబాద్లోని మూసీనది అభివృద్ధికి కేంద్రం సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు. స్కైవేల నిర్మాణానికి డిఫెన్స్ భూములను ఇచ్చారని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించినందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం కారణంగా పదేళ్లలో రామగుండం ఎన్టీపీసీలో 1600 మెగావాట్ల విద్యుదుత్పత్తి మాత్రమే జరిగిందన్నారు. దేశం 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ కూడా డెవలప్ కావాలని ఆకాంక్షించారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నల్లగొండ

నల్లగొండ జిల్లా:మిర్యాలగూడ నియోజకవర్గం శ్రీనివాస నగర్,కెయస్ఎ ఫంక్షన్ హాల్ నందు,తుంగ పహాడ్ గ్రామ వాస్తవ్యులు అయినటువంటి గాలి సైదిరెడ్డి-సైదమ్మ ల ఏకైక పుత్రిక ప్రశాంతి పెళ్లి వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు చింతరెడ్డి వెంకటరెడ్డి- గాలి ప్రశాంతి లను ఆశీర్వదించిన

**బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి**

**పాండురంగారెడ్డి తో పాటు**

తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ యంపిపి %ఁ% మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, షేక్ ముస్తాఫ,గౌరు శ్రీనాధ్, శ్రీధర్ రెడ్డి, కోడుమూరి సైదిరెడ్డి,గడ్డం సజ్జన్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,ఇస్రం లింగస్వామి,అనుముల కోటేష్, పాతనబోయిన కోటేష్, మల్లికార్జునచారి,రమేష్ చారి బీరెల్లి శ్రీధర్ రెడ్డి,కొడుమూరు నారాయణ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు స్వయంభూ శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గా ఎన్నికైన ,రిక్కల కొండా రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం/పేరూరు

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, పేరూరు గ్రామవాస్తవ్యులు అయినటువంటి రిక్కల కొండారెడ్డి శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి దేవస్థానానికి నూతన చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య,మాజీ యంపిపి %ఁ% మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, రిక్కల రామకృష్ణా రెడ్డి,గోలి జగన్ మోహన్ రెడ్డి,పోశం శ్రీనివాస్ గౌడ్, చెరుకూరి కిరణ్,షేక్ ముస్తాఫ, గౌరు శ్రీనాధ్, శ్రీధర్ రెడ్డి, కోడుమూరి నారాయణ రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, అనుముల కోటేష్,గజ్జల శివానంద రెడ్డి,ఇస్రం లింగస్వామి, మల్లిఖార్జున చారి, రమేష్ చారి, పాతనబోయిన కోటేష్, బీరెల్లి శ్రీధర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి గృహ సందర్శన పై తనకి చేసిన మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ జి .రాజు



ప్రజా గొంతుక గద్వాల టౌన్.:

ఐజ మండలంలోని ఉప్పల, బింగి దొడ్డి గ్రామాలలో పల్స్ పోలియో రెండవ రోజైనా ఇంటింటి చుక్కల మందు కార్యక్రమం అమలును మానిటరింగ్ అధికారి డాక్టర్ జి. రాజు పరిశీలన చేశారు.ఐజ టీం నెంబర్ 55 కి సంబంధించిన ఇంటింటి గృహ సందర్శన లో భాగంగాపోలియో చుక్కలు వేసిన టీం వారి దగ్గర రోజువారి నివేదిక పత్రాన్ని తీసుకొని మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజు కొన్ని ఇండ్లను తనిఖీ చేయడం జరిగింది. పోలియో చుక్కలు వేశారా లేదా పరిశీలించడం జరిగింది . పరిశీలించిన అనంతరం మార్కింగ్ కరెక్ట్ చేయాలని అన్నారు. సోమవారం నాటి హౌస్ టు హౌస్ టార్గెట్ పూర్తి చేయాలని వారికి చెప్పారు. మిగిలిన ఇండ్లను రేపు పూర్తి చేయాలని, ఏ ఒక్క పిల్లవాన్నీ కూడా మిస్ అవ్వకుండా చుక్కలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యామ్ సుందర్ మక్సుద్ , ఏఎన్ఎం దానమ్మ, శ్యామల ,వజ్ర లీలా ,పుష్ప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలు తగ్గిపోవడంతో ఎండుతున్న వరి పొలాలు

**లబోదిబో మంటున్న అన్నదాతలు**



**మార్చి 4 ప్రజా గొంతుక ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అనేక గ్రామాలలోగ్ భూగర్భ జలాలు తగుముఖం పట్టడంతో వరి చేన్లు ఎండిపోతున్నాయి, అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టి పంట పొలాలు ఎండిపోవడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. చిత్తాపురం గ్రామంలో.. ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తే వాతావరణ పరిస్థితులు అనుకూలించగా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పంట పొలాలకు సరియైన నీరు అందకపోవడంతో వరిపొలాలు ఎండిపోతున్నాయి. రైతులు గొర్లను పశువులను వరినీ.మేపుతున్నారు. దిక్కుతోచని స్థితిలో రైతన్నలు బోరుమంటూ విలపిస్తున్నారు.ఇలాగే పంట పొలాలు వెండిపోతే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోవాల్సిందని అంటున్నారు.

# ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/ మార్చి 4/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



( కొత్తగూడెం) 9 ఇంక్లిన్ గౌతంపూర్ జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు 1987-1988 పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం విద్యానగర్ ఏవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి వివిధ జిల్లాల నుండి పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో హాజరై ఆనందంతో రోజంతా గడపడం జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి స్కూల్ ఉపాధ్యాయుడు ప్రభాకర్ ఆచార్య మాస్టారు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని విద్యార్థులు ఘనంగా శాలువాతో సత్కరించి వారి వద్ద ఆశీర్వాదాలు తీసుకున్న స్వీకరించారు. . ఈ సందర్భాను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాడు క్రమశిక్షణతో ఉంచడం వల్ల నేడు చాలామంది ప్రయోజకులు అయ్యారని నేడు అపరిస్థితి లేదని ఉపాధ్యాయుడు తిట్టిన కొట్టిన తల్లిదండ్రులు వారిని సహించలేక పోతున్నారని ఇటువంటి పరిస్థితుల్లో యువత చెడు మార్గం వైపు ఆకర్షితులవుతారని స్కూల్లో ఉపాధ్యాయుడి భయం ఉంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలైపోతున్నారని దీనికి అంతటికి కారణం తల్లిదండ్రులు అతిగారబం వల్లేనని పిల్లలు ఉపాధ్యాయిని భయము లేక తల్లిదండ్రుల అతి ప్రేమతో చెడు మార్గాలలో పయనిస్తున్నారని వారు అన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ చాలా సంవత్సరంల తర్వాత అందరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది మా విద్యార్థులలో నలుగురు మరణించడం మాకు బాధ కలిగించిందని వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఒక నిమిషం వారిని స్మరిస్తూ మౌనం పాటించడం జరిగిందని అనంతరం నిర్వాహకులుగా ముందు నిలబడిన అందరినీ ఒకటిగా చేసిన దొంగరి రాంబాబు లింగ లను సన్మానించిన స్నేహితులు. అందరినీ ఒకటిగా చేసి ఖర్చుకు వెనకాడకుండా పనులన్నీ దగ్గర ఉండి నిర్వహిస్తూ ఆట పాటతో ఆనందంగా ఒకరోజు గడపడానికి అవకాశం కల్పించిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేసిన పూర్వ విద్యార్థులు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరము ఒకరోజు అందరం కలుసుకొని ఆనందంగా గడుపుదామని వారు అందరిని కోరారు.

# జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలు













**ఆర్యవైశ్య సంఘం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా కె ఆర్ వి నరసయ్య.**

ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలో సోమవారం జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో 21 ఓట్ల మెజార్టీతో కె ఆర్ వి నరసయ్య తన సమీప అభ్యర్థి గర్రెపల్లి వెంకటేశ్వర్ల పై గెలుపొందినట్లు ఎన్నికల అధికారి పబ్బతి రాజగోపాల్ కన్వీనర్ ముక్క వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 1626 ఓట్లు ఉండగా 662 ఓట్లు పోలైనవి. ఇందులో కె ఆర్ వి నరసయ్యకు 337 ఓట్లు రాగా గర్రెపల్లి వెంకటేశ్వర్లకు 316 ఓట్లు వచ్చాయని మూడవ స్థానంలో కె ఆర్ వి నరసయ్యకు మద్దతు తెలిపిన కొండ్లె పాపయ్యకు ఏడు ఓట్లు వచ్చాయని రెండు ఓట్లు చెల్ల లేదని వారు తెలిపారు. ఉత్కంఠ భరితంగా కొనసాగిన ఈ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడగా చివరకు 21 ఓట్లతో కేఆర్వి నరసయ్య గెలుపొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు చందా రాజు ఆర్యవైశ్య సంఘం హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్ ,ఆర్యవైశ్య సంఘం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు అయిత మహేష్ ఆర్యవైశ్య సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి ఆకినపల్లి మురళి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## సంగిశెట్టి క్రిస్టఫర్

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ .

మార్చి 4..ప్రజా గొంతుక ప్రతినిధి.



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ గ్యారంటీలలో భాగంగా విద్యుత్ గురించి 200 యూనిట్లు ఫ్రీగా ఇస్తామని మేనిఫెస్టో పెట్టడం దానిని వెంటనే ఆచరణలను పెట్టి విద్యుత్ వినియోగదారులు పేద ప్రజలపై భారం పడకుండా జీరో బిల్లులో భాగంగా సోమవారం నాకు జీరో బిల్లు వచ్చిందని ఎంతో ఆనందంగా ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట కట్టుబడి పేద ప్రజల వినియోగదారుల ఆశలు నెరవేర్చారని వారందరి తరఫున కృతజ్ఞత తెలుపుతున్నామని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన వినియోగదారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆనంద వ్యక్తం చేశారు.

## రెండవ రోజు పోలియో చుక్కల కార్యక్రమంలో ఏఎన్ఎం మంగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



చిన్నారులు పోలియో బారిన పడకుండా తప్పనిసరిగా, చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని వినాయక నగర్ యు.పి.హెచ్.సి ఏఎన్ఎం మంగ అన్నారు. సోమవారం వాజ్పేయి నగర్, రేణుకానగర్ కాలనీలలో ఇంటింటి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు పోలియో చుక్కలు వేయించడంలో చిన్నారుల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దని,మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని ఆమె సూచించారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వినాయక నగర్ యు.పి.హెచ్.సి ఏఎన్ఎం మంగ కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు యాక లక్ష్మి,సరిత,జ్యోతి, ఝాన్సీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని పొదుపు మహిళలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

## -జిల్లా కలెక్టర్ హరిచందన కి వినతి

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నల్లగొండ



పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు ఈరోజు ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరిచందనా దాసరి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఇటీవల నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించడం జరిగిందని ఈ సర్వే ఆధారంగా మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. నేటికీ పావలా వడ్డీ రుణాలు అందడం లేదని, బ్యాంక్ లు అధిక వడ్డీ లు వసూలు చేస్తున్నారని, సంఘం గ్రూపు లోనుకు బ్యాంకులకు వెళ్ళగా లక్ష కు పైగా బలవంతంగా డిపాజిట్లు పెట్టుకుంటున్నారని తెలిపారు.దీనిపై న బ్యాంక్ లు వడ్డీ ఇవ్వడం లేదు.ఇది ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లాలో బ్యాంకర్స్ అమలు చేస్తున్నాయని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ,మహిళా పొదుపు సంఘం సభ్యురాలు మరణిస్తే లోను మాఫీ చేయాలని మహిళా సభ్యురాలు పిల్లలకు స్కాలర్షిప్స్ ఇవ్వాలని అభయ హస్తం డబ్బులు జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్నవి 2018 నవంబర్ వరకు ఇచ్చారు అందులో ఎస్ సి ,ఎస్ టి సంఘాలకు 2021 వరకు ఇచ్చారు. అసెంబ్లీలో రద్దు చేస్తూ చట్టం కూడా అయినప్పటికీ నేటికీ విడుదల చేయలేదని వెంటనే ఇవ్వాలన్నారు. స్త్రీ నిధి డబ్బులు జిల్లాలో సక్రమంగా అమలు కావడం లేదు దుర్వినియోగం అవుతున్న ఆరోపణలు ఉన్నయాని గ్రామాలలో 50,60 సంఘాలకు ఒక సంఘ బంధం కమిటీలు ఉన్నవి. నిబంధన ప్రకారంగా 35 సంఘాలకు ఒక సంఘం ఉండేవిధంగా చూడాలని అన్నారు .ప్రతి సంవత్సరం సంఘ బంధం నూతన కమిటీల ఎన్నిక జరగాలని కానీ జరగడం లేదని అన్నారు. సంఘ బంధం గ్రామ కమిటీలకు భవనాలను నిర్మించి ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ ,జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ ,జిల్లా సహాయ కార్యదర్శులు చనగాని నాగమణి, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, కారంపొడి ధనలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయి

లీడ్ ఇండియా వ్యవస్థాపక చైర్మన్ సుదర్శన్ ఆచార్య

ఘనంగా పెద్ద గోల్కొండ జ్ఞాన సరస్వతి పాఠశాల 19వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక //ప్రతినిధి// మహేశ్వరం

సమాజ నిర్మాతలుగా బావి భారతదేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామి దేశంగా నిలిపే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని లీడ్ ఇండియా వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఎన్వి సుదర్శన్ ఆచార్య అన్నారు పెద్ద గోల్కొండ గ్రామంలోని శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ పాఠశాల 19వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ పి నిరంజన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి కార్యక్రమంలో ఆయా ముఖ్య అతిథులు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులు చదువుకోవాలని సూచించారు దేశం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలవాలంటే అది విద్య ద్వారానే సాధ్యం అవుతుందన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో అంకితభావంతో విద్యను అభ్యసించాలని సూచించారు 19 సంవత్సరాలుగా శ్రీ జ్ఞానస్వతి విద్యా మందిర్ గ్రామీణ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా అందించడం అభినందనీయం అని యజమానానికి ధన్యవాదాలు తెలిపారు పాఠశాల నిరంజన్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు చక్కని విద్య అందించాలనే ఉద్దేశంతో పాఠశాలను నెలకొల్పడం జరిగిందన్నారు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంపిఎస్ఎ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి మండల అధ్యక్షులు పి చంద్రశేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్లు కే లక్ష్మయ్య పద్మావతి ఆనంతా రెడ్డి ఎం మహేందర్ రెడ్డి ఎంపిటిసి గడ్డమీది యాదగిరి ఐటిఐ కాలేజ్ ఆఫ్ యువకులు ఎం బలవంత్ రెడ్డి ప్రిన్సిపల్ పి రవీందర్ డైరెక్టర్ పి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు 19వ వార్షికోత్సవం వేడుకల





సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా జరపడం జరిగింది పాఠశాల యజమాన్యం.

# స్వర్ణయ ముద్దగౌని వెంకటేశం గౌడ్ ప్రథమ వర్ధంతి జ్ఞాపకార్ధంగా

శంషాబాద్ కూరగాయల మార్కెట్ ఎదురుగా

ఫై ఓవర్ క్రింద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్

ప్రజా గొంతుక:రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆర్ ఆర్ గౌడ్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ సిద్ధాంతి కాలనీలోని కీర్తిశేషులు ముద్దగౌని. వెంకటేష్ గౌడ్ ,మీరు మా నుండి దూరమైన,నీ రూపం మా కళ్ళ ఎదుటే ఉంది, నీ మాటలు మాకు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి. నీ చిరునవ్వు మాకు కనిపిస్తూనే ఉన్నాయి. నీవు లేవనే మాట మా శ్వాసకు అడ్డుపడుతూనే ఉంది. నీవు మా మధ్యలేకున్నా మా అందరి మనసులు నీ హృదయాన్ని పలకరించగలవని ఆశతో జీవిస్తున్నాము.మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ.. రోజు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముద్దగౌని కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు, కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, జ్ఞానోద, అనిల్ సందీప్ గౌడ్ జగన్ గౌడ్ భాస్కర్ గౌడ్,మోహన్ గౌడ్ పృథ్వీ నాగరాజుభాస్కర్ గౌడ్ .శ్రీనివాస్ రమేష్, పార్టీల నాయకులు పాల్గొన్నారు



# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా : శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్




ప్రజా గొంతుక /కేసముద్రం /మార్చి /4

కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లిమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ గ్రామంలో సమావేశం నిర్వహిస్తే నా ఊర్లో ఉన్నట్టుగా ఉంటుంది.- శాసన సభ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా నాకు నాలుగువందలు పై చిలకు మెజారిటీ అందించిన కోరుకొండపల్లి గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు,గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలన్న,అభివృద్ధి జరగలన్న అందరూ ఐకమత్యంగా ఉండాలి అన్నారు...



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు దాస్రు నాయక్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, కేసముద్రం పట్టణ అధ్యక్షుడు రావుల మురళి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలెపక నాగరాజు, సీనియర్ నాయకులు ముల ఖులోక్ రెడ్డీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వెంకన్న, గోపాల్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు సట్ల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ రెడ్డి, కనుకుల రాంబాబు, ఓబీసీ అధ్యక్షుడు చిట్ల సంపత్, రమేష్, మహేష్,మాజీ సర్పంచ్, కిష్టు, మాజీ ఎంపీటీసీ వెంకన్న,బాలాజీ రెడ్డీ,మెడి ఉపేందర్, సారయ్య, మాజీ ఉపసర్పంచ్, చంద్రయ్య,వెంకటస్వామి, భూక్యా సతీశ్, విజేందర్, వెంకన్న, నాగరాజు, కోమరమల్లు,ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం





ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

ఆరు గ్యారెంటీలు 60 ఏళ్ల చరిత్రలో నిలుస్తాయని బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ అన్నారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, డిసిసి జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీ పథకాలు ఎన్నికల హామీల లో ఇచ్చిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల లోపే నాలుగు పథకాలు అమలు చేసి మరో పథకాన్ని ఈనెల 11 వ తారీకునాడుప్రారంభించబోతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ పేద ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ నాలుగు పథకాలను అమలు చేసి చరిత్రలో నిలిచింది అని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించి పేద ప్రజలపై భారాన్ని తగ్గించిందన్నారు. రానున్న రోజుల్లో మరో రెండు పథకాలకు అమలు చేస్తుందన్నారు. పేదవారి ఇంటి కల నుకాంగ్రెస్పార్టీనెరవేరుస్తుందన్నారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్, ఉపాధ్యక్షులు నీలజంపయ్య ,పిట్టల రాములు, మాజీ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య, యూత్ అధ్యక్షులు నీల నవీన్ కుమార్, యూత్ గ్రామ ఉపాధ్యక్షులు బొమ్మ జనార్ధన్, కార్యదర్శి పులుగం నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారబోయిన మహేందర్,పస్తం పోశయ్య, చింతల కర్ణాకర్, పిన్నింటి బాపు రెడ్డి,నీల కృష్ణ,గుండా కేశవులు,కాటం రాజేష్, సోలా బాలరాజు, మామిడాల నరసింహులు,పస్తం తిరుపతి, కటకంఆనందం, పిట్టల సాయి, పర్వతం రాకేష్, బచ్చన్నపేట మండల నాయకులు సమన్వయ కమిటీ అధ్యక్షులు అల్వాల ఎల్లయ్య, మండల అధ్యక్షులు వంచ వెంకటరెడ్డి, బాలకిషన్ గౌడ్, హరిబాబు ,మాసాపేట రవీందర్ రెడ్డి , దిడిగా రమేష్, సందెల రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ద్యేయం.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగయ్య అన్నారు.కామునిపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీసీ రోడ్లు వేసి గ్రామ ప్రజల కళ్ళలో వెలుగులు నింపాలని ఈ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కొనియాడారు.ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతొ ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలను తెలుకొని వాటిని పరిష్కరించడం ప్రజా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మురళీకృష్ణ,బక్కని శీను, నాగరాజు, బక్కని నర్సింలు,జంబు మొగులయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్లారికల్ స్టాఫ్ కు అవగాహన సదస్సు






ప్రజా గొంతుక న్యూస్ /మార్చి 4/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఏరియాలోని ఎంవిటీసీ నందు నూతనంగా జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 (ఎక్స్టర్నల్) క్లారికల్ స్టాఫ్ కు 2024 మార్చి 4 సోమవారం ఇండక్షన్ (అవగాహన సదస్సు) ట్రైనింగ్ ప్రోగ్రాం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు స్వీకరించిన అభ్యర్థులకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, నిబద్ధతతో, పనిని ప్రేమించినట్లయితే వారు వారికి కేటాయించిన విధులకు తప్పక న్యాయం చేస్తారని తెలియజేశారు. అలాగే గతంలో సింగరేణి సంస్థ నష్టాలు ఉన్నప్పుడు అప్పుడు ఉన్న సింగరేణి ఉద్యోగులందరూ ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదంతో అందరూ కలిసికట్టుగా అంకితభావంతో పనిచేస్తూ సింగరేణి సంస్థను లాభాలలోకి తీసుకొచ్చారని తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో మీరు కూడా మీకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ మీకు సింగరేణి సంస్థ పురోభివృద్ధికి తోడ్పడుతూ మీ వంతు బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవరావు, ఎంవిటీసీ మేనేజర్ బి.వి.ఎస్ శర్మ, కే. చంద్రశేఖర్ ఎస్ఈ (ఎస్ఎంఎంసి), డివైపిఎం ఎం. శ్రావణ్ కుమార్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున్ మరియు ఇతర ఉద్యోగులు, అవగాహన సదస్సుకు హాజరైన క్లారికల్ స్టాప్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శ్రీశైలం తరలిన శివ స్వాములు



ప్రజా గొంతుక గద్వాల టౌన్.:

మల్దకల్ మండల కేంద్రంలో సోమవారం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రతో శిరస్సుపై ఇరుముడి ధరించి శివ స్వాములు శ్రీశైలం మహా క్షేత్రానికి తరలి వెళ్లడం జరిగింది. వారికి కుటుంబ సభ్యులు స్నేహితులు ఘనంగా శివ స్వాములను సాగనంపారు. మల్దకల్ మండలం లోని ప్రతి గ్రామంలో శివ స్వాములు 41 రోజులపాటు దీక్ష పూని శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గతంలో కొన్ని గ్రామాలకే పరిమితమైన శివదీక్ష లు నేడుగ్రామ గ్రామాల కు విస్తరించుచున్నది. అనేక గ్రామాల్లో శివ దీక్షలు చేపట్టే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తున్నది. శివ స్వాములు భక్తి పారవశ్యంలో 41 రోజులపాటు దీక్ష భూని మహాశివరాత్రికి శ్రీశైలం తరలి వెళ్లడం ఆనవాయితీగా వస్తున్నది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 4

వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని సుంకి శాల. గ్రామ శివారులో. గుర్తు తెలియని వ్యక్తి ఫిబ్రవరి 25 నాడు అస్వస్థతకు గురికాగా చికిత్స కోసం స్థానికులు రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని చికిత్స పొందుతూ ఆ వ్యక్తి సోమవారం మృతి చెందాడని వలిగొండ ఎస్సై. డి మహేందర్. తెలిపారు మృతుడికి సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వరిగొండ పోలీస్ స్టేషన్లో తెలపాలని. 8712662484. అన్నారు.

## నిత్యవసర సరుకులు 50కేజీ ల బియ్యం వితరణ





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వాస్తవ్యులు రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో వర్క్ చేస్తున్న ఉద్యోగులు మరియు ఇతర స్నేహితులు, బంధుమిత్రులు అందరూ కలిసి స్థాపించిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వారిలో కొంతమంది మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రమునకు నిత్యవసర సరుకులు మరియు 50 కేజీల బియ్యంను వితరణగా అందజేసినారు.

ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ లోని సభ్యులు ఎస్ ఆర్ కె ప్రసాద్ ఎస్ లక్ష్మణన్ బి నరేష్ కుమార్ సి ఎచ్ మాధవరావు యం ఫణి కుమార్ మరియు వారి పిల్లలు జగ్గయ్యపేట నుంచి వచ్చి 50%ఎస్త్రం% బియ్యంను, నిత్యవసర సరుకులను వితరణగా చేసినారు. హెల్పింగ్ హాండ్స్ సభ్యులు జగ్గయ్యపేట నుంచి వచ్చి మాకు హెల్ప్ చేయుటకు బియ్యంను నిత్యవసర సరుకులను ఇచ్చినందుకు మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు మదర్ థెరిస్సా సేవా సదనముమానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423

## దౌదర్పల్లి విద్యార్థులకు బంగారు పథకాలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్.........

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలోని దౌదర్పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు 11 మంది గోల్డ్ మెడల్స్ ను సాధించినట్లు మాస్టర్ ఫారుక్, నిషా తెలియజేశారు. హైదరాబాదులోని టోలిచౌక్ లో నేషనల్ లెవెల్ కుంగ్ ఫ్యూ, కరాటే ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంటులో ఈ విద్యార్థులు పాల్గొన్నారు అని వారు తెలిపారు. వీటిలో అద్భుతమైన ప్రదర్శన తో ప్రథమ స్థానం సాధించి 11 గోల్డ్ మెడల్స్ సాధించినట్లు వారు పేర్కొన్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల ఈ విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వేణుగోపాల్ రెడ్డి సోమవారం నాడు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఈ విద్యార్థులను అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫాతిమా, విద్యావతి, మాధవి, లక్ష్మీకాంత్ రెడ్డి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టీంను పరిచయం చేసుకుంటున్న ఎక్సైజ్ సీఐ



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నాగార్జునసాగర్ లో జరుగుతున్న 70వ అంతర్ జిల్లాల సీనియర్ బాలుర కబడ్డీ పోటీల్లో భాగంగా రంగారెడ్డి మరియు జనగం మధ్యలో జరుగుతున్న కబడ్డీ టీంని పరిచయం చేసుకుంటున్న సీఐ ఏడుకొండలు ( ది మిషన్ వ్యవస్థాపకులు) తో రామన్ గౌడ్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు

ప్రజా గొంతుక న్యూస్ /ప్రతినిధి ఖమ్మం: ఇరుగు పుల్లారావు




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు ఖమ్మం లో (డి వీ కే,భాస్కర్ నంది నగర్) భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మొదటి రోజు మహాసభల ప్రారంభ సూచకంగా అరుణ పతాకాన్ని పిసిసి సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ కార్యదర్శి సుభాష్ దేవ్ ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుఆహ్వానం పలికారు. రుణోదయ సాంస్విక సమైక్య కళాకారులు ఓ అరుణ పతాకమా చే గోనుమా రెడ్ సెల్యూట్, బాంబు ల వర్షం కురిసినా బారు పిరంగలు మోగిన ఎ తిన జండా దించకోయ్ అరుణ పతాకకు జై పాటలు పాడారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి సందేశం ఇచ్చారు. ప్రతినిధులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా మహాసభలకు హాజరైన జర్మన్ కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్ పి డి నాయకులు సుష ప్రసంగిస్తూ ప్రపంచంలో సంప్రదాయ సామ్రాజ్యవాద దేశాలు ఉన్నాయనీ, వీటికి వ్యతిరేకంగా పోరాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న భారతదేశ పరిస్థితులను విశ్లేషిస్తూ వాటిని మార్చుకొని ఒక పార్టీగా మాసులైన్ గా ఏర్పడటం అభినందనియమన్నారు. ఇదే భారతదేశానికి మంచి మార్పుగా విశ్లేషించారు. అంతర్జాతీయ ఉద్యమానికి కూడా చాలా ఉపయుక్తం అవుతున్నదన్నరు నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మసాల్) కేంద్ర నాయకులు ఠాగూర్ కనాల్ మాట్లాడుతూ, మూడు విప్లవ పార్టీలు కలిసి ఒకే విప్లవ పార్టీగా ఏర్పడటం అంతర్జాతీయ ముఖచిత్రంలో కూడా ఇది ఫస్తున్నదనారు. ఇరుదేశాలలోప్రజలు, మహిళలపై దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. ఒకే మతం ఒకే సంస్కృతి పోతున్నదని అన్నారు. భారత్లో ని బహుళ విధానం స్థానంలో ఒకే మతం ఒకే నేషన్ తీసుకురావడానికి ఆర్ఎస్ఎస్ బిజెపి పనిచేస్తున్నది అన్నారు. నేపాల్ లో రాజ్య వ్యవస్థ పోయి గణతంత్ర వ్యవస్థ వచ్చిందని అది ఇంకా ప్రజాస్వామ్యం వైపు ప్రయాణం పూర్తి కాలేదు అన్నారు. మళ్లీ నేపాల్ లో నిరంకుశ రాచరికం పునరుద్ధరణ కోసం ఓడిపోయిన పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.భరత్ లో ఆర్ఎస్ఎస్ నిరం కుశత్వన్ని నెలకొల్పటానికి ధర్మం పేరు మీద ప్రయత్నిస్తున్నారు. ఇరుదేశాలలో గణతంత్ర రాజ్యాలను నిర్మూలన చేసి, నిరంకుశ రాజ్యాలను తేవాలని పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీలంక నుండి శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ సందేశాన్ని పంపారు. యూనిటీ కమ్యూ నిస్ట్ పార్టీ నాయకులు మురుగేషన్ పరస్రామన్ ప్రసంగించారు. అదేవిధంగా సిపిఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ నాయకులు సందేశం ఇచ్చారు. జర్మమన్ కమిషనర్ పార్టీ నాయకులు మహాసభలో పాట పాడారు. అదేవిధంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు అమరవీరులను గానం చేశారు.మహాసభలు ప్రారంభానికి ముందుగా ప్రతినిధులు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. మాసాల వేదిక మీద యూనిటీ మహాసభల ఆర్గనైజింగ్ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటు రంగారావు, సుభాష్ దేవ్, సంజయ్ సింగ్ వి, దేవత శర్మ కే రమా,కేజీ రామచందర్, రిషి, తదితరులు వేదిక మీద ఆసిన్ లైనారు. మహాసభ హాలు నినాదాలతోకూడిన ఫ్లెక్సీలతో అలంకరించినారు.

# సొంతగూటికి చేరుకున్న మాజీ సర్పంచ్



-కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ జాగృతి మహిళ మండల అధ్యక్షురాలు పిన్నింటి కావ్య



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని, చిన్న రాంచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ , జనగామ జిల్లాడిసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆధ్వర్యంలో చిన్న రాంచర్ల మాజీ సర్పంచ్,పిన్నింటి బాపురెడ్డి, మాజీ మహిళ జాగృతి బచ్చన్నపేట మండల అధ్యక్షురాలు, కావ్య రెడ్డి, మాజీ వార్డు మెంబర్ బాలరాజు, మంద కమలాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరారు, అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని ఆరోగ్యశ్రీ పెంపు మహిళలకుఉచిత బస్సు, ప్రతి ఇంటికి ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ ఇవ్వడం ఆనందకరమైన విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో, జిల్లా కిసాన్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బాల్ రెడ్డి, జిల్లా నాయకులు,జిల్లెల్ల దయాకర్ రెడ్డి,బల్నెరాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులుమాల్లసిద్ధులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, నిమ్మ నర్సిరెడ్డి, గాదేపాక దిలీప్, మహిళా అధ్యక్షురాలు గొల్లపల్లి ఊర్మిళ, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మధిర శివాలయం వద్ద ఏర్పాట్లు పరిశీలన

ప్రజా గొంతుక న్యూస్/ మధిర
ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



**ఈనెల 8న జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా మాజీ ఛైర్మెన్ పాటిబండ్ల సత్యంబాబు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు టౌన్ ఎస్ఐ నారా బోయిన సంధ్య , భక్తులు రాక సందర్భంగా అవసరమైన వసతులపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మాగం ప్రసాద్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ షేక్ జహంగీర్ రహీం, బాహటం శ్రీనివాసరాజు వనజ తదితరులు**

## ఎస్సై మహేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్బీ తండా నాయకులు



పెద్దవంగర మార్చ్ 4(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండల ఎస్.హెచ్ఓ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బానోత్ మహేష్ ను ఎల్బీ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ కంద్యా,ధరావత్ రమేష్,కారోబార్ జాటోత్ నెహ్రు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.మరియు వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ

## -పార్టీ శ్రేణుల హర్షం
## - వాడవాడలా సంబురాలు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం:



అంతా ఊహించినట్లే బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును కేసీఆర్ ఖరారు చేశారు. సోమవారం హైదరాబాద్ లో పార్టీ ఖమ్మం జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించి, ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎంపీగా రెండు సార్లు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన నామ నాగేశ్వరరావు 2009, 2019 లోక్ సభ ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో సునాయాసంగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పై 1 లక్షా 68 వేల 62 ఓట్ల భారీ మెజార్టీ తో ఖమ్మం ఖిల్లాపై విజయకేతనం ఎగురవేశారు. ఆ తర్వాత నుంచి పార్టీ లోక్ సభా పక్ష నేత గా లోక్ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల వాణిని బలంగా వినిపిస్తూ తనదైన శైలిలో ప్రజల మద్దతుతో ముందుకు దూసుకుపోతున్నారు. 2005 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న నామ బీఆర్ ఎస్ లో 2019 మార్చి లో జాయిన్ అయి పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచి, ప్రత్యర్థి పార్టీపై ఘన విజయం సాధించారు. పూర్వ వరంగల్ జిల్లా డోర్నకల్ మండలం బలపాల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో నామ ముత్తయ్య, నామ వరలక్ష్మి దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించారు. పారిశ్రామిక వేత్తగా బహుముఖంగా రాణించిన నామ నాగేశ్వరరావు రాజకీయాల్లో కూడా తన మార్క్ రాజకీయంలో దూసుకెళుతూ తనదైన ముద్ర వేశారు. పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నామ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు గురించి లోక్ సభలో పెద్ద ఎత్తున గళం వినిపించారు. కేసీఆర్ , కేటీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీ కేంద్రంగా అవిశ్రాంతంగా పోరాడుతూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు. అందుకే కేసీఆర్ ఆయన అభ్యర్థిత్వాన్ని మళ్లీ ఇప్పుడు ఖరారు చేశారు.నామ అయితేనే అందర్నీ కలుపుకుపోయి సునాయాసంగా ప్రత్యర్థిపై ఘన విజయం సాధిస్తారని కేసీఆర్ బలంగా విశ్వసించినట్లు భావిస్తున్నారు.

### హర్షం - సంబురాలు

నామ నాగేశ్వరరావు పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ప్రకటించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షధ్వానాలు వ్యక్తమవుతు న్నాయి. అన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు , పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబు రాలు చేసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను అత్యధిక బంపర్ మెజార్టీతో గెలిపించుకుంటామని పార్టీ శ్రేణులు ముక్త కంఠంతో స్పష్టం చేస్తున్నాయి.

# మార్చి 6న జాబ్ మేళా నిర్వహణ ...

- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

ప్రజా గొంతుక ఓదెల :

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6న బుధవారం రోజున ఉదయం 11 గంటలకు పెద్దపల్లి బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి. ఐ.)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు హైదరాబాదులోని అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్, ట్రైని ఫార్మాసిస్ట్, ఫార్మసీ ట్రైని, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్, ట్రైని అసోసియేట్, ప్రోడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాల కొరకు డి-ఫార్మసీ, బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ, డిగ్రీ, బిబిఎం., ఇంటర్, పదవ తరగతి అర్హతలు గల వారు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో, పూర్తి సమాచారంతో జాబ్ మేళా కు హాజరు కావాలని, ఎంపిక కాబడిన వారికి నెలకు వేతనము ఉద్యోగ స్థాయిని బట్టి ఉంటుందని తెలిపారు.

ఇతర వివరాలకు 8985336947, 9502642441, 9885824326 ఫోన్ నంబర్ లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్ లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం...

- జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి. నథానియల్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

2024-25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాదులోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి లో ప్రవేశం కొరకు జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మార్చి 11 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి. నథానియల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (6) సీట్లు కేటాయించడం జరిగిందని,

**ఒకటవ తరగతిలో**

లంబాడిలకు మూడు, గోండు/నాయకపోడు వారికి ఒకటి, ఎరుకుల వారికి ఒకటి, ఇతరులకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు అభ్యర్థి 2017 జూన్ 1 నుండి 2018 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 11లోగా కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి మార్చి 14న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 0878-2242208 నందు సంప్రదించాలని పి.నథానియల్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు...

- జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్
- చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందించాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి :






ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రారంభించే కార్యక్రమాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.

సోమవారం ఎన్టిపిసి మిలీనియం హాల్ లో నిర్వహించిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు.

జడ్పీ సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ, వ్యవసాయ, జిల్లా సంక్షేమ, సాగు నీటి, మైనింగ్, పశుసంవర్ధక, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలపై ప్రధానంగా చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ,ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏఒక్క అర్హుడు సైతం ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా ఉండవద్దని ఆయన అధికారులకు సూచించారు.

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ డి 83, డీ 86 కాలువల కింద చివరి ఆరికట్టు వరకు సాగునీరు అందాలని, రైతుల పొలాలు ఎండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గొర్రెల పంపిణీ పథకం క్రింద ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇప్పటికే డీడీలు చెల్లించి గొర్రెల యూనిట్ల రాని వారికి డిడీ సొమ్ము తిరిగి చెల్లించే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధి హామీ పనులు నిబంధన మేరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు.

జిల్లాలో ఉన్న ఇసుక డంపుల నుంచి లారీల ద్వారా అక్రమంగా ఇసుక రవాణాను నియంత్రించాలని అన్నారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు,పెద్దపల్లి జిల్లా నివాసుల సొంత అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తీసుకువెళ్లే అవకాశం ఉందని, లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని, డంపుల వద్ద సీసీ కెమెరాలు పరిశీలించి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ ఆదేశించారు సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఓదెల జడ్పిటిసి గంట రాములు పలు అంశాల పై ప్రశ్నలు లేవనెత్తారు. జిల్లాలో నూతనంగా మినీ అంగన్వాడి కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్సారెస్పీ కింద ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడంలో అధికారులు అలసత్వం వహించడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని, అవసరమైన మేర సాగునీటిని వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు లారీల ద్వారా జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని.ఇప్పటికే అక్రమంగా ఇసుక రవాణా తరలించుకుని వెళ్లిన లారీల వివరాలు సీసీ కెమెరాల ద్వారా సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాలలో 15 వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకొని అవసరమైన ఇండ్లకు నూతన ట్యాప్ కనెక్షన్లు అందించాలని, రాబోయే వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ, ఇంట్రా పనుల నాణ్యత, చెల్లించిన బిల్లులు తదితర అంశాలపై విచారణ జరపాలని ఆయన కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కింద చేపట్టే పనులు చట్ట ప్రకారం జరగాలని, గ్రామసభ నిర్వహించి పనులు గుత్తేదారులకు అప్పగించాలని ఆయన పేర్కొన్నారు ఈ జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ సీఈవో కె.నరేందర్, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు,ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలినడకన శ్రీశైలానికి వెళ్లిన గద్వాల వాసులు



ప్రజా గొంతుక గద్వాల టౌన్...........

శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబదేవి మల్లికార్జున స్వామి వార్ల ను దర్శనం చేసుకోవడానికి గద్వాల పట్టణం నుంచి ఉపాధ్యాయులు శివ ప్రసాద్, మల్లికార్జున్ ,వీరభద్రప్ప, భాస్కర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శంకర్ ,అడ్వకేట్ రవిశంకర్, బుక్ స్టాల్ యజమాని మదన్ మొత్తం ఎనిమిది మంది జట్టుగా ఏర్పడి వారు కాలినడకన శ్రీశైలం బయలుదేరారు. శనివారం ఉదయం శ్రీశైలం కాలినడకన వెళ్ళు భక్తులకు దారి మార్గమైన నంద్యాల జిల్లా ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం నుండి వీరు కాలినడక ప్రారంభించి గో సాయి కట్ట శ్రీ వీరాంజనేయ స్వామి గుడి వరకు అడవి మార్గం, నాగలూటి శ్రీ వీరభద్ర స్వామి గుడి వరకు మెట్ల మార్గం, దామెర్లకుంట వరకు అడవి మార్గం, పెద్ద చెరువు వరకు కొండ మార్గం చేరుకొని అక్కడ రాత్రి బస చేశారు. మరుసటి రోజు తెల్లవారుజామున బయలుదేరి మఠం బావి వరకు కొండ మార్గం, భీముని కొలను వరకు మెట్ల మార్గం, కైలాస ద్వారం వరకు రోడ్డు మార్గం మీదుగా శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని ఆదివారం చేరుకున్నారు. దాదాపు 40 నుంచి 50 కిలోమీటర్లు మేర వారు నడక సాగించారు. శ్రీ భ్రమరాంబ దేవి మల్లికార్జున స్వామి వార్ల ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారు తిరిగి ఆదివారం రాత్రి శ్రీశైలం నుంచి కర్నూలుకు ప్రైవేటు వాహనంలో బయలుదేరి సోమవారం తెల్లవారుజామున కర్నూల్ చేరుకున్నారు. కర్నూలు నుంచి రైలు లో బయలుదేరి గద్వాల పట్టణానికి చేరుకున్నారు.

# అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతరంగా విజయం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఆరో వార్డు బస్టాండ్ ఆవరణంలో ఒకటో అంగనవాడి సెంటర్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్, పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు,వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా పోలియో చుక్కలు వేయించాలని కోరినారు ఈ కార్యక్రమంలో అంగనవాడి హాయఅమ్మ ప్రియాంక ఆర్ పి ,టీ కే రేణుక, ఏ ఎన్ ఎం పి పద్మ, నాగార్జున, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి..

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
- జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి :







ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.

సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రజల అర్జీలను స్వీకరించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ జి.కావేరి మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనులకు ఉన్న పెండింగ్ బిల్లులు ఎంబి రికార్డులు నమోదు చేసి త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి, నీటిపారుదల శాఖకు రాస్తూ వెంటనే ఎంబి రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు రూపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

రామగిరి మండలం చందనా పూర్ గ్రామ పంచాయతీకి చెందిన కే. ఓదేలు సింగరేణి కంపెనీ చందనాపూర్ లోని ఎస్.సి. కాలనీని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేసి నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వం చర్యలు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

ఉపాధి కల్పన ప్రధాన అంశంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించు కుంటూ ప్రజలకు మరింత ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో మహిళా సంఘాలకు చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో మహిళా సంఘాలలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన నలుగురు మహిళలకు ఒక్కొక్కరికి సుమారు 25 వేల రూపాయల విలువ చేసే హై స్పీడ్ కుట్టు మిషన్ ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఉపయోగపడే విధంగా హై స్పీడ్ కుట్టు మిషన్ ను అందిస్తున్నామని, దీని ద్వారా రోజు మరింత వేగంతో పని చేసి ఎక్కువ బట్టలు కుట్టవచ్చని కలెక్టర్ తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన యూనియన్ బ్యాంక్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. కుట్టు మిషన్ల ద్వారా ఒక మహిళ ఆర్థిక స్థితిగతులు మారడంతో పాటు వారి కుటుంబంలో, వారి ఇంట్లో పిల్లల జీవితాలలో సైతం మంచి మార్పులు వస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లు సి.ఎస్.ఆర్ నిధులతో మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రాధాన్యత అంశంగా బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు సంయుక్తంగా కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

యువతకు ఉపాధి సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు శిక్షణ అందించేందుకు త్వరలో టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ప్రతి మండలంలో కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలకే జిల్లాలోని పాఠశాలలో చదివే విద్యార్థుల యూనిఫారం కుట్టే ఆర్డర్ అందిస్తామని అన్నారు. మహిళా ఆర్థిక సాధికారత దిశగా సోమవారం మొదటి అడుగు వేసామని, దీనిని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు అనంతరం ఆర్.బీ.ఐ. ద్వారా జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన జడ్పీహెచ్ఎస్







పెద్దపల్లి విద్యార్థి తాజ్ బేగ్, జడ్పీహెచ్ఎస్ ధర్మారం విద్యార్థిని జి.సాత్వీక, జడ్పీహెచ్ఎస్ రాగినేడు విద్యార్థిని కే.నందిని లను కలెక్టర్ అభినందిస్తూ 2 వేల రూపాయల చెక్కులను అందించారు ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిజిఎం అపర్ణా రెడ్డి, ఎల్.డి.ఎం. వెంకటేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీ 83 క్రింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలి....



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో ఎస్సారెస్పీ డీ 83 కాల్వ క్రింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముందుగా పెద్దపల్లి మండలం రంగాపూర్, కమాన్ పూర్ మండలం గుండారం , రామగిరి మండలం బేగంపేట గ్రామాల్లో ఉన్న డీ 83 కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,నీరు వృధా కాకుండా సమర్థవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని కలెక్టర్ సూచించారు.డి 83 కాల్వ కింద 5వ తడి సాగునీటి విడుదలలో చివరి ఆయకట్టు ప్రాంతాలైన మంథనికి సాగునీరు అందకపోవడంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి చొరవచే మరింత నీరు విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం సాగునీరు మంథని ప్రాంతానికి చేరిందని, రానున్న 18 గంటల పాటు వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ చివరి ఆయకట్టు వరకు పొలాలకు నీరు అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

రాబోయే రెండు తడులలో సైతం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, రైతుల పొలాలు ఎక్కడా కూడా ఎండి పోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈలు మంథని - బల రామయ్య, పెద్దపల్లి -శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



ప్రజా గొంతుక ఓదెల :

శివపల్లి గ్రామంలోని విజయరమణ రావు నివాసంలో ఓదెల మండలం, గుంపుల గ్రామానికి చెందిన తిప్పరపు మల్లయ్య అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా మల్లయ్య కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎంర్ఫ్ ద్వారా రూ. 1,25,000/- లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు ఎల్ఓసి చెక్కును సోమవారం మల్లయ్య కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రాములు ను కలిసిన సింగారం యువకులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, ఆయన తనయుడు కల్వకుర్తి జడ్పిటిసి బిజెపి నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ లను మండలంలోని సింగారం గ్రామ యువకులు బోడ గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎంపీ రాములు అధికారిక నివాసంలో యువకులు కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే పోతూగంటి భరత్ ను అభినందనలు తెలిపారు. బీజేపీ నాగర్ కర్నూల్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం తెలిపారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు...

రాజపేట, మార్చి 4 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:



రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు, యాదగిరిగుట్ట ఆర్యవైశ్య సత్రం కార్యదర్శి ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులతోపాటు పలువురు ప్రముఖులు శాలువా పూలమాల తో సత్కరించి కేక్ కట్ చేయించి మిఠాయి పంపిణీ చేశారు. ఆరోగ్యంకాపాడు కావాలంటూ, ప్లాస్టిక్ కూల్ డ్రింక్స్ నిషేధించాలంటూ కోరుతూ ఈ సందర్భంగా కొబ్బరి బొండం ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సట్టు తిరుమలేశ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, ప్రభాకర్, పాండవుల నరేందర్, జర్నలిస్టు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. సోషల్ మీడియా ద్వారా అన్ని పార్టీల నాయకులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనిల్ కుల సంఘాల పెద్దలు ప్రజా ప్రతినిధులు పలువురు పెద్దలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒకే దినపత్రికలో 27 సంవత్సరాల కాలం పాటు కొనసాగడం పట్ల ఉప్పల రమేష్ ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కోరారు. అంతకుముందు రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు ఉప్పల రమేష్ నిర్వహించగా ఆలయ అర్చక స్వాములు అష్టోత్తర పూజలతో వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గృహజ్యోతి పథకం ప్రారంభం పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లాలోని బాలాజీ నగర్ లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు.అర్హులైన ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ తంగెళ్ళపల్లి వేణుమాధవ్,జిల్లా సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జయరాజ్,మరియు జనగామ డివిజనల్ ఇంజనీర్ యం.యల్.నారాయణ రెడ్డి,మరియు స్థానిక వార్డు కౌన్సిలర్లు పి.సుధా,వి.అనిత,ప్రవీణ్,సంజీవరెడ్డి మరియు డి.వేణుగోపాల్ అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి,టౌన్ ఏఈ పి.శంకర్,ఎస్.ఎల్.ఐ రవిందర్,లైన్మెన్ బాలు,ప్రదీప్,నాగరాజు మరియు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు పథకాలు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు.పథకాలు గెలుపొందిన విద్యార్థులలో 18 సంవత్సరాల కటాస్ విభాగంలో రాజు బంగారు పథకం,అండర్ 14 సంవత్సరాల స్పారింగ్ విభాగంలో అక్షిత్ మణివర్ధన్ బంగారు పథకం,కటాస్ లో కాంస్య పథకం సాధించగా 12 సంవత్సరాల కటాస్ విభాగంలో ఓ స్వప్నిల్ రజత పథకం,అండర్ 14 సంవత్సరాల బాలికల విభాగంలో సింగరి మణ్విత,బండారి స్రవంతి రజత పథకాలు గెలుపొందగా,బాలుర విభాగంలో శ్రీధర్మశాస్త్ర కాంస్య పథకం,10 సంవత్సరాల కటాస్ విభాగంలో ఓ సాకేత్,వై.విరాట్,రజత పథకాలు గెలుపొందగా 12 సంవత్సరాల బాలుర కటాస్ విభాగంలో ఓ.నిక్షిత్ మణివర్ధన్,బి.మణిరణధీర్,యస్.మణిరుధ్విక్,కాంస్య పథకాలు 8 సంవత్సరాల కటాస్ విభాగంలో వై చాణక్య కాంస్య పథకం సాధించారు.పథకాలు సాధించిన విద్యార్థులను సినీ హీరో,కరాటే మాస్టర్ ఇంద్రసేన,టోర్నమెంట్ ఆర్గనైజర్ బాబురావు,విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్,సీనియర్ కరాటే మాస్టర్స్ సదాశివుడు,వడ్డెపల్లి సురేష్,వెంకటేష్, గోపన్న,నందప్రసాద్,కన్నన్ గౌడ్ తదితరులు అభినందించారు.

## కురుమ సంఘం గ్రామ అధ్యక్షులుగా జూకంటి వెంకటేశం ఏకగ్రీవం...







రాజపేట మార్చి 4 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజాపేట మండల కురుమ హడక్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బూరుగుపల్లి కురుమ సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో

పెద్ద కురుమ జూకంటి వీరయ్య, గౌరవ అధ్యక్షులు జూకంటి చెన్నయ్య,

అధ్యక్షులు జూకంటి వెంకటేష్, ఉపాధ్యక్షులు జూకంటి నరసయ్య,

కార్యదర్శి జూకంటి సిద్దిరాజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారుపల్లి మాజీ సర్పంచ్ గౌర భక్కయ్య, రేగు సిద్ధులు, మండల కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 72 వినతులు: జిల్లా కలెక్టర్



ప్రజా గోంతుక న్యూస్ ప్రతినిధి:

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 72 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఫిర్యాదిదారుల నుండి వినతులను స్వీకరించారు. భూ సమస్యలకు సంబంధించి 35, ఇళ్లకు సంబంధించి 7, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 13, ఉద్యోగాల కోసం 5, పోలీస్, మున్సిపల్ శాఖలకు సంబంధించి మూడు చొప్పున, గిరిజన సంక్షేమం, మధ్య నిషేధం, డిఆర్డిఓ, లీడ్ బ్యాంకులకు సంబంధించి ఒక్కొక్క వినతులు వచ్చాయి

## నూతన సి ఐ కి చిరు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఇటీవల మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన డి మధు కి మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు ఆధ్వర్యంలో సమితి సభ్యులు పరిచయ కార్యక్రమం తదనంతరం దుశ్శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ముందుంటామని మదిర సేవా సమితి కార్యక్రమాలు తెలుసుకొని సేవలను అభినందిస్తూ సేవా సమితికి మా తరపు నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టౌన్ ఎస్ఐ సంధ్య గారు, శివాలయం మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు, అద్దంకి రవికుమార్, నిడమానురి వంశీ, మునుగోటి వెంకటేశ్వర్లు, మధిర సేవా సమితి సభ్యులు కోమటిడి శ్రీనివాసరావు, మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, యర్రా లక్ష్మణరావు, మువ్వా రామకృష్ణ,షేక్ జహంగీర్, కోమటి సుధాకర్, బాహాటమ్ వనిజ, ఎస్కే సైదా, ఎస్కే ఖాదర్, మైనిడి జగన్ మోహన్ రావు, వేముల నవీన్, వెచ్చా వీరభద్రరావు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# రామగుండంలో కారు పార్టీ ఖాళీ...!!!

## -డివిజన్ల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరిక...!!!

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ప్రజాహిత సిద్ధాంతాలు, విధివిధానాలు,రామగుండం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్న నాయకత్వంపై నమ్మకంతో రామగుండం కార్పొరేషన్ బిఆర్ఎస్ కార్పొరేటర్లు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు . దానికి ఎమ్మెల్యే కూడా అనుమతించినట్లు చెప్పటం జరిగింది. అదేవిధంగా ఎలాంటి పదవులు,టికెట్ల

షరతులు లేకుండా వస్తున్న సదరు కార్పొరేటర్లను స్వాగతించి, అందరూ కలిసి ప్రజల కోసం పనిచేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.రామగుండం కార్పొరేషన్ లో ఉన్నటువంటి బి ఆర్ ఎస్ కార్పొరేటర్ల వేదన, వారు మాట్లాడుతూ మేము కార్పొరేటర్ గా గెలిచినప్పటి నుండి బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడి, డివిజన్లో సరైన పనులు చేయక, గత ప్రభుత్వం డివిజన్ అభివృద్ధికి సహకరించలేదని, అన్ని పనులు శిలాఫలకాలికే పరిమితమై ఉన్నాయని ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఇలా అయితే రానున్న కాలంలో డివిజన్ ప్రజలకు ఏ మొహం పెట్టుకొని వెళ్తామని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అభివృద్ధి జరుగుతుందని ఆశించి మేము కాంగ్రెస్ పార్టీలో చేరామని, పదవుల కోసం ఏ రోజు ఆశించలేదని, పనిచేసే చూపించాలని కాంగ్రెస్ పార్టీలో చేరామని కార్పొరేటర్లు ఆవేదనతో వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో మా డివిజన్ ప్రజలకు అభివృద్ధి చేసి చూపెడతామని వారు అన్నారు. గత ప్రభుత్వంలో కూడా మాకు సరైన గుర్తింపు లేక, ఎన్నో కార్యక్రమాలు మా సొంత ఖర్చులతో లక్షల లక్షలు వెచ్చించి ఖర్చు చేసి అప్పుల పాలయమని, మా సొంత ఖర్చులు కూడా డివిజన్ ప్రజల కోసమే ఖర్చు



చేసామని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా పైని%శీ%చ్చేలా మా కృషి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్లో చేరిన వారు మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు గనుముకుల మహాలక్ష్మి తిరుపతి, దాతు శ్రీనివాస్, ఏగోలపు రమాదేవి శ్రీనివాస్, నీలం పద్మ గణేష్, సాగంటి శంకర్, కల్వల శిరీష సంజీవ్, ఇంజపురి పులెందర్, దొంత శ్రీనివాస్, దుబాసి లలిత మల్లేష్, బాల రాజ్ కుమార్ మేకల సదానందం, కొమ్ము వేణు, పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, జెట్టి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



-సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

- పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు,గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్

ప్రజా గొంతుక ప్రతినిధి/వరంగల్:

సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు,గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ అన్నారు.సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను అభినవ్ భాస్కర్ ఆవిష్కరించారు.ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టంను అమల్లోకి తెచ్చింది.దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు.ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి,ఆర్టీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన అధ్యక్షులు నమిండ్ల హరీష్,వరంగల్ జిల్లా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కెల్లి పవన్ కళ్యాణ్,వరంగల్ జిల్లా యువజన ఉపాధ్యక్షులు మంద ప్రవీణ్,బోయిని నగేష్,సురేష్, మనోజ్,అరుణ్ కుమార్,సిలువేరు సురేష్,విష్ణు,సంధ్య,భోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కష్టంలో తోడుగా నిలిచిన మెకానిక్ యూనియన్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం పట్టణ కేంద్రంలో చౌటుప్పల్ టూ వీలర్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మెకానిక్ సమస్యలు గురించి మాట్లాడుతూ మేకానిక్లకు ఎవరికైనా సమస్యలు వచ్చినా మెకానిక్ యూనియన్ వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని అలాగే ఇటీవల తంగడపల్లి రోడ్డులో శ్రీ సిద్ధి వినాయక బైక్ పాయింట్ నందు షాట్ సర్క్యూట్ జరిగి వారి షాపు పూర్తిగా దగ్ధం అవడం జరిగింది.వారికి సహాయంగా చౌటుప్పల్ మెకానిక్ యూనియన్ సభ్యులు అందరు విరాళాలు సేకరించి షాపుయజమాని కే రాజు,బి జగన్ లకు ఆర్థిక సహాయంగా 70,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగినది.ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో మెకానిక్ లు అందరు తోడ్పాటుగా ఉండడం మన మెకానిక్ ల ఐక్యతకు నిదర్శనం కావున అందరం కలిసి యూనియన్ ని ముందుకుతీసుకపోవాలని,యూనియన్ లో ఉండడం వల్లన వారు మాకు తోడ్పాటు అందించినందుకు యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఉడుగు నాగరాజు గౌడ్,మహేష్ చౌటుప్పల్ టూ వీలర్ అధ్యక్షులు బోయ యాదయ్య,ప్రధాన కార్యదర్శి పాక రాము,ఉపాధ్యక్షులు వినుకొండ శ్రీధర్,శ్రీను,చిలుకం స్వామి ,గౌరవ అధ్యక్షులు వి అంజయ్య,జనార్దన్ రెడ్డి,జే శ్రీను,పాలెం మహేష్,ప్రవీణ్,రాచకొండ ఆంజనేయులు,లక్ష్మణ్,రవి,భాస్కర్,లింగుస్వామి నరేష్,కిరణ్,బోయ నరసింహా,ఐలయ్య,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# శివదీక్ష స్వాముల శ్రీశైల యాత్ర



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని నూతన శివాలయం శివదీక్ష స్వాములు శ్రీశైలం వెళుతున్న సందర్భంగా శ్రీశైల జ్యోతిర్ముడి యాత్రను ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మెన్ వెన్ రెడ్డి రాజు. ఈ కార్యక్రమంలో శివమాల దీక్ష స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పల్లా





- పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎగ్జామ్స్ కిట్ల అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి/చేర్యాల:

విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండాలని,తన వంతుగా పరీక్షలకు ఉపయోగపడే విధంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను అందించి అండగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు,తల్లిదండ్రులు ఎమ్మెల్యే పల్లాకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.కాగా ముఖ్యంగా పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలకమని,త్వరలో జరగబోయే పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.ఇందులో భాగంగానే నియోజకవర్గంలోని చేర్యాల,కొమురవెల్లి,మద్దూర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందచేశారు.సోమవారం చేర్యాల,కొమురవెల్లి మండలాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో, మద్దూర్ మండలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష సామాగ్రిని అందచేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దూల్మిట్ట మండలంతో పాటు మద్దూర్ మండలంలోని మిగిలిన పాఠశాలలో పరీక్ష సామాగ్రిని మంగళవారం అందచేయడం జరుగుతుందన్నారు.

# చౌడారం గ్రామంలోని అసైన్డ్ భూములను పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలి



ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు చేసిన

రైతు సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు సీసా శ్రీధర్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లా రైతు సంక్షేమసంఘం ఆధ్వర్యంలో జనగామ మండలము లోని చౌడారం గ్రామములోని 10 సర్వేనెంబర్ పై సోమవారం నాడు జరిగిన ప్రజావాణి లో కలెక్టర్ కు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రైతు సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు సీసా శ్రీధర్ మాట్లాడుతూ చీటకోడూర్,చౌడారం గ్రామాలకు చెందిన పేద వారికి జీవనోపాధి కోసం గతములో ప్రభుత్వము భూములు ఇచ్చినారని,అట్టి భూములను తన రాజకీయ పలుకుబడితో చీటకోడూర్ గ్రామ ఒ నాయకుడు అట్టి అసైన్డ్ భూములను ఆక్రమించుకొని పేద రైతులను వారి పొలాలలోనికివెళ్ళకుండా చుట్టు పెన్సింగ్ చేసి ఎవరిని రానీయడం లేదని,ఇట్టి విషయమై గత టి.ఆర్.ఎస్. ప్రభుత్వములోచాలా సార్లు అధికారులకు మొర పెట్టుకున్న ఎవ్వరు పట్టించుకోలేదన్నారు.కావున కొత్తగా వచ్చిన కలెక్టర్ స్పందించి జనగామ మండలము చౌడారంగ్రామములోని 10వ సర్వేనెంబర్ భూమిని సర్వే చేయించి పేదల భూమిని ఆక్రమించిన వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్య తీసుకొని పేద రైతులకు భూమిని అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ప్రజావాణి ద్వారా కోరినట్లు తెలిపారు.వారి వెంట ఉపాధ్యక్షురాలు మారగోని లక్ష్మి,ప్రధాన కార్యదర్శి నీల నరేష్ బాబు,సంయుక్త కార్యదర్శి గువ్వల రవి,మైనార్టీ నాయకులు సిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి



భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:

టిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్ రాథోడ్ అధ్యక్షతన వివిధ ఉపాధ్యాయ సమస్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈవో గారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది డీఈవో కార్యాలయంలో మెడికల్ బిల్లులు ఆలస్యం అవుతున్నాయి ఆలస్యం లేకుండా ఫైలును సత్వరమే డి ఎం హెచ్ ఓ ఆఫీస్ కి పెంచాలని కోరడం జరిగింది ఇటీవల కాలంలో మంజూరైన బిల్లులు తక్కువ మొత్తం లో మంజూరయి వస్తున్నాయి కావున జిల్లా వైద్యాధికారితో మాట్లాడి నిర్నిత మొత్తంలో మంజూరు అయ్యేవిధంగా చూడాలని జరగబోయే పదవ తరగతి పరీక్షలకు ఇన్విజిలేషన్ డ్యూటీల వల్ల పాఠశాలల నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది అవ్వకుండా చూడాలని గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న ఎండిఎం బిల్లులను సత్వరమే మంజూరు చేయాలని సెకండ్ ఫేజ్ లో పాఠశాల గ్రాంట్లు రిలీజ్ అయి ఉన్నాయి. వాటిని పాఠశాలల ఎకౌంట్లో జమ చేయగలరు ఎస్ఎంసి చైర్మన్ వ్యవస్థను ప్రభుత్వము రద్దు చేసినందున నిధుల విత్డ్రా కొరకు అదే పాఠశాలలో పనిచేస్తున్న జూనియర్ ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టి టి ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ బిచ్చ రాష్ట్ర సహాధ్యక్షులు రాములు నాయక్ జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్ రాథోడ్ మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ చౌహాన్ పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కోసం ఐక్యంగా పోరాడుదాం

## -ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి.

ప్రజా గొంతుక దినపత్రిక

వనపర్తి: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడి సాధించుకుందామని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా ప్రెస్ క్లబ్ సమావేశం భక్త రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. విలేకర్లను విడదీసి పాలిస్తున్న జర్నలిస్టు యూనియన్ల నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. కొంత మంది జర్నలిస్టులు యూనియన్లను అడ్డుపెట్టుకుని వనపర్తి ప్రెస్ క్లబ్ ను విచ్ఛిన్నం చేయుటకు కుట్రలు చేస్తున్నారని, దాన్ని మనం తిప్పికొడుదామన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాల విషయంలో అప్పటి జర్నలిస్టు యూనియన్ నాయకులు మోసం చేశారని ఆయన చెప్పారు. గతంలో రెండు, మూడు సార్లు ప్లాట్లు పొందిన వారే మళ్ళీ ప్లాట్లు తీసుకుని అర్హులైన జర్నలిస్టులకు న్యాయంగా దక్కాల్సిన వారికి అన్యాయం చేశారని గుర్తు చేశారు. జర్నలిస్టులకే కాకుండా రిటైర్డ్ ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు ప్లాట్లు కేటాయించడం శోచనీయమన్నారు. గత పాలకులను అడ్డుపెట్టుకుని జర్నలిస్ట్ లు మోసాలకు పాల్పడ్డారని ఆయన చెప్పారు. మళ్లీ ఇప్పుడు ప్రెస్ క్లబ్ ముసుగులో జర్నలిస్టులను మోసం చేయుటకు పాత జర్నలిస్ట్ యూనియన్ వారు ప్రయత్నిస్తున్నారని, వారి తీపి మాటలు నమ్మి మరోసారి మోస పోవద్దన్నారు. ప్లాట్లు రాని జర్నలిస్టులు ఐక్యతతో ఉండి ప్లాట్లు సాధించుకోవాలన్నారు. ప్రెస్ క్లబ్ సారథ్యంలో అందరం ప్లాట్లుసాధించుకుందామన్నారు.



అంతకు ముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు స్వామి, పవన్ లను శాలువా, బోకెలతో సన్మానించారు. ఈ సమావేశంలో సీనియర్ రిపోర్టర్స్ దశరథం, పూరి సురేష్, లింగం గౌడ్, రామకృష్ణారెడ్డి, రవి శంకర్ గౌడ్, సంతోష్, రిపోర్టర్స్ హుస్సేన్, శేఖర్, రవి ప్రసాద్, ఆంజనేయులు యాదవ్, సాయిరాం, కృష్ణయ్య, నరసింహ రాజు, విష్ణు, శ్రీనాథ్, రవి, ప్రవీణ్, బండి రాజు, అశోక్ గౌడ్, ఆంజనేయులు, కృష్ణ , ఖలీల్, అరుణ్ కుమార్, మనోహర్, స్వామి, బాలు, లక్ష్మీనారాయణ, పర్వతాలు, అశోక్, బాలకృష్ణ, కుర్మయ్య, అలీ, జియ, రమేష్, ఎం. కృష్ణ, వేణుగోపాల్, మన్నెం, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ ని కలిసిన కార్పొరేటర్ గనుముకుల మహాలక్ష్మి తిరుపతి.!!!

**- కార్పొరేటర్ గనుముక్కుల మహాలక్ష్మి తిరుపతి**

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ 50వ డివిజన్ కార్పొరేటర్ గనుముక్కుల మహాలక్ష్మి తిరుపతి హైదరాబాదులో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని గనుముక్కుల మహాలక్ష్మి తిరుపతి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జరిగింది. అలాగే డివిజన్లోని పలు సమస్యలపై సీఎంకు వివరించడం జరిగింది.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

ప్రజా గొంతుక / బొమ్మలరామారం

కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100% అమలు చేస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్లను ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అందులో భాగంగానే నాలుగు గ్యారంటీలు అయిన ఉచిత బస్, గృహా జ్యోతి,500 లకు గ్యాస్సిలిండర్, ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల కు పెంపు కార్యక్రమాలను అమలుచేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పాలమూరు లో బీజేపీ గెలుపు పక్కా

**-కార్యకర్తలే బీజేపికి బలం,బలగం: డీకే అరుణ.**

దేవరకద్ర (ప్రజా గొంతుక) వికె

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. సోమవారం అసెంబ్లీ ప్రవాస్ యోజన దేవరకద్ర నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశనికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ..అన్ని వర్గాలను గురించి ఆలోచిస్తున్న మోదీ నీ మనం నిలబెట్టుకోవాలనీ,కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేస్తే విజయం ఖాయం,కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, అయోధ్య రామ మందిర నిర్మాణం, రామ రాజ్య స్థాపనకు ప్రధాని మోదీ చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు.కరోనా పరిస్థితుల్లో మోదీ వాక్సిన్, రేషన్ ఇచ్చి ఆదుకున్న విషయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మోదీ ఋణం తీర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి ఆదుకున్న విషయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి కార్యకర్త భవిష్యత్ లో చొక్కా ఎగరేసుకుని తలెత్తుకొని జీవించాలంటే కేంద్రంలో మన పార్టీ గెలుపునకు కృషి చేయాలనీ, కంకణ బద్ధులై నిలవాలని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని బూత్ స్థాయి కమిటీల నియామకాలు, పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతానికి కావాల్సిన సహాయ సహకారాల పై ప్రధానంగా చర్చించారు. పార్టీ ముఖ్య నేతలు బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేసేలా ప్రణాళికబద్దంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ,



క్లస్టర్ ఇంచార్జి బంగారు శృతి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రమేష్, పార్లమెంట్ ఫుల్ టైమర్ బుడ్డన్నతో పాటు పలువురు బీజేపీ ముఖ్యనేతలు, బిజెపి పదాధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన 20 ట్రక్కుల ఇసుక సీజ్ పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు నిలిపివేత



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామ శివారులోని నూతన పెట్రోల్ బంక్ నిర్మాణ పనుల కొరకు అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 20 ట్రక్కుల ఇసుక నిల్వలను తాసిల్దార్ చంద్రశేఖర్ సోమవారం సీజ్ చేశారు. పక్కా సమాచారంతో బంక్ నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించిన తాసిల్దార్ నిర్వహించిన ఇసుకకు సంబంధించిన అనుమతి పత్రాలు తీసుకురావాలని పెట్రోల్ బంక్ నిర్వాహకుల్ని ఆదేశించారు. దీంతో బంకు నిర్వాహకులు ఇసుకకు సంబంధించిన అనుమతి పత్రాలు చూపించకపోవడంతో 20 ట్రక్కుల ఇసుకను తాసిల్దార్ సీజ్ చేశారు. అనుమతి పత్రాలు చూపించేంతవరకు పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు ఆపివేయాలని పెట్రోల్ బంక్ యాజమాన్యాన్ని ఆదేశించారు. మండలంలోని ఎవరైనా గృహ నిర్మాణ అవసరాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణాల నిమిత్తం ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం టిఎస్ఎండిసి సైట్ ద్వారా అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమంగా తొలకలు సాగించిన, అక్రమంగా ఇసుక నిలువలు చేసిన చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి...



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ముస్తాబాయింది పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు మార్చి 05 వ తేదీ నుంచి 09వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు . ఆలయంలో బ్రహ్మోత్సవాలు 5 వ తేదీన బ్రహ్మోత్సవాల పూజలు, 6 వ తేదీన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.7 వ తేదీన స్వామి వార్ల ఉత్సవమూర్తులతో గ్రామంలో శోభయాత్ర 8 వ తేదీన ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో సామూహిక రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు లింగోద్భవ కాలంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు మహా హారతి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వీరభద్రయ్య తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ఆలయ అధికారులు అర్చకులు కోరుతున్నారు.

## అలంపూర్ లో మహా కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

...... ఐదవ శక్తిపీఠం, దక్షిణ కాశీ, శ్రీశైల పశ్చిమ ద్వారం, తెలంగాణలో ఏకైక శక్తిపీఠం అయిన అలంపూర్ లో మహా కుంభాభిషేక కార్యక్రమాలు సోమవారం నాటి నుండి ప్రారంభమయ్యాయి. శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల దేవాలయాల సముదాయంలో శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహ వాచనం, ఆచార్యది రుత్విగ్వరణము, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన, నాంది దేవత ఆహ్వానం, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, అగ్ని మథనము, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు, క్షేత్రపాలక, చతు షష్టి యోగిని, నవగ్రహ, సర్వతోభద్ర మండల దేవత ఆహ్వానం, వాస్తు హెూమం, వాస్తు పర్యాగ్ని కరణము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ పూజారులు, ఆలయ నిర్వహకుల ఆధ్వర్యంలో కొనసాగాయి. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం తో పాటు భక్తులు ఈ కార్యక్రమాలను కనులారా తిలకించారు.

## దాసరి నెమలిపూర్ గ్రామంలో ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

డిండి మండలం దాసరి నెమలి పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 37 వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు ఈనెల12నుండి16వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ చైర్మన్ గంగిడి వెంకట్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాలయానికి వచ్చేటటువంటి భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని గీర్మా గౌని శ్రీ వాణి సుధీర్ గౌడ్ మెదక్ వాస్తవ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈనెల12న మంగళవారం అధ్యయనోత్సవం13న అకురోహణ గజారోహణ14 గురువారం శ్రీ పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు 15 శుక్రవారం సామూహిక వ్రతాలు 16 శనివారం తెల్లవారుజామున 3 గంటలకు బ్రహ్మోత్సవం రథోత్సవం తదుపరి పూర్ణాహుతి అప్పబృతా స్థానము రాత్రి ఏకాంత సేవ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు రాత్రి సమయంలో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ యొక్క బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 14.03.2024 నాడు ఉచితంగా ఎలిమినేటి మాధవరెడ్డి లయన్స్ క్లబ్ నేత్ర వైద్యశాల దేవరకొండ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఏడుపాయల జాతరలో ఎలాంటి ఇబ్బందులు రావద్దు

### ఏడుపాయల జాతరపై సమీక్ష

మెదక్ ప్రజా గొంతుక న్యూస్:



ఏడుపాయల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు కోరారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏడుపాయల వన దుర్గ భవాని మాత జాతర పై మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితం తో ఏడుపాయల వన దుర్గ భవాని జాతర నిర్వహించాలని, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జాతర ఏర్పాట్లు చేయాలని కోరారు. ఏడుపాయల అమ్మవారికి, మెదక్ ప్రజలకు సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.”జాతర నిర్వహణలో తాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, బ్యాటరీ ట్యాప్స్, అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి, క్యూలైన్ తదితర ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ ఏడాది 7 లక్షల మంది దుర్గ భవాని మాతను దర్శించుకోనున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్యంలో ఐదుగురు సెక్టర్ ఆఫీసర్లను, 100 డస్ట్ బిన్ లు, ఒక షిఫ్ట్ లో 300 మంది పనిలో నిమగ్నం అయ్యేటట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పనిలో నిమగ్నమయ్యే సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్ లు, ప్రత్యేక పాగింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు. దర్శనం కోసం ప్రత్యేకంగా బారికేడ్లు , పార్కింగ్, వీఐపీ పార్కింగ్ ,చెక్ డ్యాం దగ్గర, భక్తుల క్యూ లైన్ ల కోసం పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రత్యేకంగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తున్నామని,

130 మంది గజ ఈతగాళ్లు ఉండేటట్లు రెండు షిఫ్ట్ లో పనిచేసేటట్టు నియామకం చేస్తున్నట్లు వివరించారు. భద్రత కోసం ప్రత్యేకంగా ఎన్ సీసీ, పోలీస్ , ఎన్ ఎస్ ఎస్ టీమ్ లు,100 సీసీ కెమెరాలు, నాలుగు అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వికలాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేకంగా 20 వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు. 250 మంది వైద్య సిబ్బందిని ,నాలుగు అంబులెన్స్? , శానిటైజర్లు, మాస్కులు, 10 మెడికల్ క్యాంపులు, ఫాగింగ్ ఏర్పాటు, మందులు ,టాబ్లెట్స్ ఓఆర్ ఎస్ ప్యాకెట్స్ ,పాముకాటు మందులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లా నుంచి హైదరాబాద్? లాంటి ప్రత్యేక నగరాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున మొత్తం వనదుర్గ భవాని దేవస్థానానికి 1507 ప్రత్యేక బస్సులు, 8 మినీ బస్సులు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు ఎమ్మెల్యే కు తెలియజేశారు.””దొంగతనాలు ,జేబు దొంగల నివారణ కోసం ప్రత్యేకంగా మఫ్టీ పోలీసులు ,మహిళల రక్షణ కోసం షీ టీంలు, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మే పదార్థాలపై నిఘా పెంచాలని ఎమ్మెల్యే అధికారులకు తెలియజేశారు. జాతరలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. అడవి జంతువులు, క్రూర మృగాల నుంచి రక్షణ కోసం ఫైర్ క్రాకర్స్ ను మాల్చనున్నట్టు సూచించారు. టికెట్ కౌంటర్లు, ప్రసాదం కౌంటర్లు పెంచాలని సూచించారు. సైన్ బోర్డులు ,రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయాలన్నారుఅనేక రకాల సామాజిక కార్యక్రమాలు , సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతర సందర్భంలో భక్తులు రద్దీ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదరపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని రకాల సౌకర్యాలు నిర్వహించి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, జిల్లా అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.”

## ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఎం ధర్నా




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సిపిఎం మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీవో కు మెమొరాండం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహా మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం. చెరువులోకి బస్వాపురం ప్రాజెక్ట్ ద్వారా పిలాయిపల్లి కాలువ నుండి గోదావరి జలాలు అందించాలని తంగడపల్లి చెరువులోకి చర్లగూడం ప్రాజెక్ట్ నుండి సాగు త్రాగు నీరు అందించాలని,పట్టణ కేంద్రంలోని అంగడి స్థలాన్ని సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని,గాంధీ పార్క స్థలాన్ని సర్వే చేసి పార్క్ అభివృద్ధి చేయాలని ప్రారంభించిన పనులను పూర్తి చేయాలని మున్సిపల్ కేంద్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని,నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు దండ అరుణ్ కుమార్,బొజ్జ బాలయ్య,ఆకుల ధర్మయ్య,కమిటీ సభ్యులు బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను,బావండ్లపల్లి స్వామి, చికూరి ఈదయ్య,బొమ్మకండి కృష్ణ,నెల్కికంటి నరసింహా కొంగరి కనకయ్య గునమోని రాములు ఏనుగుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మకు దరఖాస్తుల ఆహ్వానం

**–జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



అర్హులైన ప్రతి ఒక్కరూ జిల్లాలోని కామన్ సర్వీస్ సెంటర్లలో పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎల్బి ఛాంబర్ లో జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.18 ఏళ్లు నిండిన వారు ఈ పథకానికి అర్హులని అన్నారు.ముందుగా ఆధార్ అప్డేట్ చేసుకోవాలని అన్నారు.తరువాతే ఆధార్,రేషన్ కార్డుతో ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.మండలాల్లో బ్యానర్లు ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో ఈ పథకంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ పథకం కింద లక్ష రూపాయల రుణాన్ని 18 నెలల వాయిదాలతో రూ.5 వడ్డీకి అందిస్తుందన్నారు. అలాగే 2 లక్షల రూపాయల రుణాన్ని 30 నెలల వాయిదాలతో రూ.5 వడ్డీకి అందిస్తుందని తెలిపారు.అలాగే దరఖాస్తుల స్క్రూటినీ పారదర్శకంగా నిర్వహించి అర్హులకు ఈ పథకం అందేలా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ రమేష్,డిపిఓ రంగాచారి,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కలువల శ్రీనివాస్ కు యశోద హాస్పిటల్ యాజమాన్యం బహుమతి



మంచిర్యాల వాసవి క్లబ్ నిర్వాహకులు బహుమతి అందచేత

ప్రజాగొంతుక న్యూస్/మార్చి 04/మంచిర్యాల జిల్లా:-

మందమర్రి మండలం:-మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు , సీనియర్ జర్నలిస్టు, మార్పు దినపత్రిక మంచిర్యాల జిల్లా బ్యూరో ఇన్చార్జి కలువల శ్రీనివాస్ ప్రతిరోజు వార్తలను ప్రతినిత్యం ప్రజలకు చేరావేస్తునందుకు గాను ఆయనకు రెండు బహుమతులు గౌరవంగా అందజేయడం జరిగింది ఇటీవల కాలంలోనే హైదరాబాద్ యశోద హాస్పిటల్ కు సంబంధించిన ఒక వార్త అలాగే మంచిర్యాల వాసవి క్లబ్ కు సంబంధించిన వార్తలు ఎప్పటికప్పుడు మంచిగా వ్రాస్తూ ప్రజలకు తెలిసేలా చేస్తున్నందుకు హైదరాబాద్ యశోద హాస్పిటల్ కు చెందిన సంబంధిత ఆసుపత్రి యాజమాన్యం సీనియర్ జర్నలిస్టు కలువల శ్రీనివాస్ కు ఒక సిల్వర్ కాయిన్ గిఫ్ట్ గా బహుకరించారు. అలాగే మంచిర్యాల వాసవి క్లబ్స్ నిర్వాహకులు కూడా కలం పెన్నుతో రూపొందించిన ఒక గిఫ్ట్ ను అందజేయడం జరిగింది.

## కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడి ప్రజా జీవితంలోకి రండి

### మావోయిస్టు సానుభూతిపరులకు పోలీస్ వారి విజ్ఞప్తి



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: మావోయిస్టు జీవితాన్ని, కాలం చెల్లిన మావోయిస్టు సిద్ధాంతాలను వీడి ప్రజా జీవితంలోకి వచ్చి ప్రశాంతంగా జీవించాలని మావోయిస్టు సానుభూతిపరులకు దుమ్ముగూడెం పోలీసులు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు పార్టీ తెలంగాణలో ప్రస్తుతం ఉనికి కోల్పోయిందని, మావోయిస్టు పార్టీలో పనిచేసే నాయకులు, దళ సభ్యుల కోసం వారి కుటుంబ సభ్యులు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, ఇప్పటికైనా మీ కుటుంబ సభ్యుల కోసం మావోయిస్టు పార్టీని వీడి కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని తెలియజేస్తూ సోమవారం సాయంత్రం మండలంలోని పెద్ద బండి రేవు, పెద్ద నల్లబెల్లి, చిన్న నల్లబెల్లి, ములకపాడు గ్రామాల ప్రధాన కూడళ్లలో పోలీసులు ఫ్లెక్సీలను కట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కేశవ్, గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

**– జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ షేక్ రిజ్వాన్ బాషా**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్,రోహిత్ సింగ్ లతో కలిసి వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా 112 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా నోటీసులు జారీ చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాంజిపేట గ్రామం రఘునాథపల్లి మండలానికి చెందిన బిట్ల నరేష్ భూమికి సంబంధించి తమ ఆస్తిని అమ్మినట్టు ఎటువంటి ఆధారం లేకపోవడంతో సాధా బైనామా రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.కన్నెబోయిన గూడెం గ్రామం నర్మేట మండలానికి చెందిన జయరాజు తన భూమిని అక్రమంగా తన అన్న పేరు మీదకు రాయించుకున్నాడని,చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని జనగామ ఆర్డీఓకు దరఖాస్తు చేసియున్నారు.పసరమడ్ల గ్రామానికి చెందిన ప్రజలు తమ ఇండ్ల స్థలాలను ఊరి సర్పంచి భయభ్రాంతులకు గురిచేసి 10 మంది ఇళ్ళ స్థలాలను గుంజుకున్నారని,తమ ఇళ్ల స్థలాలను తమకు ఇప్పించాలని జనగామ డిపిఓ కు ఆర్జీ ద్వారా కోరారు.షాపల్లి గ్రామం జఫర్గడ్ మండలానికి చెందిన అమరేందర్ రెడ్డి తమ భూమి పై విచారణ చేసి తమకు వచ్చే భాగాన్ని ఇప్పించి తమ పేరును నమోదు చేయవలసిందిగా ఎంఆర్ఓ జఫర్గడ్ కి వినతిపత్రం సమర్పించనైనది.చిన్న రామంచర్ల గ్రామం బచ్చన్నపేట మండలానికి చెందిన అందె మల్లేశం అక్రమ పట్టా భూమి రద్దు కొరకు బచ్చన్నపేట తహసిల్దార్ కు దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్,డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ యస్కె.ఇస్మాయిల్,డిఈఓ రాము,జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి,డిబ్ల్యూఓ జయంతి,డిఎఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్,డిపిఓ రంగాచారి,సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మధుసూదన్ రావు పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ



ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు జన్మదిన వేడుకలు నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ పరిధిలో తన అభిమానులు బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్,మున్సిపల్ కౌన్సిలర్ కోడి వెంకన్న,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్తపారి సతీష్,పెద్దగాని వెంకన్న,మాదిగ జేఏసీ యూత్ జెఏసి జిల్లా అధ్యక్షుడు తలారి పరమేష్,అధికార ప్రతినిధి బొడ్డు సత్తీష్,ఇరిగి గురునాదం,నాగరాజు,జగదీష్, లతీఫ్,ఏనుగు వెంకట్ రెడ్డి,ఇరిగి రామకృష్ణ,వెంకన్న,నాగిళ్ళ శంకర్,కురుపాటి రవీందర్,కురుపాటి లింగుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అనుముల ప్రాజెక్ట్ హాలియా సెక్టర్ నందు మహిళ దినోత్సవ వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /హాలియా





నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ నందు,మార్చి 1 నుండి 8 వరకు జరిగే మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టర్ నందు వీరయ్య నగర్, హాలియా .1 అంగన్వాడీ కేంద్రాలలో ఏసి డిపిఓ సువర్ణ అధ్యక్షతన లింగ వివక్షత,మహిళా సాధికారత పై మహిళలకు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది, లింగ సమానత్వం ఒక ప్రాథమిక హక్కు అని పురుషులతో సమానంగా స్త్రీలు కూడా సమాజాభివృద్ధిలో పాలుపంచుకుంటారని అర్ధనారీశ్వరుడి రూపమే వివరిస్తున్నది, మహిళాభ్యుదయంతోనె ప్రపంచ శాంతి సౌభాగ్యాలు సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతున్నదని మహిళలకు వివరించడం జరిగింది, సమానత్వం మహిళా సాధికారతను ప్రపంచ దేశాలకు మార్గదర్శకం చేస్తున్నది ప్రపంచవ్యాప్తంగా 750 మిలియన్ల మహిళలు బాలికలు 18 ఏళ్లకు ముందే వివాహం చేసుకోవడం జరిగినది చిన్న వయసులో వివాహం జరగడం వలన శారీరక మానసిక ఎదుగుదల తక్కువగా ఉంటుందని లింగ వివక్షత రూపుమాపాలంటే నాణ్యమైన విద్య సామాజిక న్యాయం అసమానతలు పేదరికం లింగ బేధం ఆకలి చావులు నిరుద్యోగం లాంటి లింగ సమానతతో ఒక ప్రాథమిక హక్కుని పురుషులతో సమానంగా స్త్రీలు కూడా సమాజాభివృద్ధిలో పాలుపంచుకుంటారని అర్ధనారీశ్వరుడి రూపమే వివరిస్తుంది, మహిళాభ్యుదయంతోని ప్రపంచ శాంతి సౌభాగ్యాలు సుస్థిరాభివృద్ధి సుసాధ్యమే అని గమనించిన ఐరాసా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు లింగ సమానత్వం మహిళా సాధికారతను తీసుకోవడం జరిగింది బాలికలకు నిర్బంధ ఉచిత విద్య మహిళా హక్కుల పరిరక్షణ, లైంగిక హింసలను కఠినంగా కట్టడి చేయడము, బాల్యవివాహాలను నిరోధించడం, ప్రజాప్రతినిధులలో మహిళల శాతాన్ని పెంచడం ప్రజారోగ్య వసతుల కల్పన వృత్తి ఉద్యోగాలు రాజకీయ పదవుల్లో రిజర్వేషన్ల అమలు లాంటి చర్యలతో లింగ సమానత్వ సాధనకు కృషి చేయాలని చెప్పడం జరిగింది ప్రపంచ మహిళలలో 13 శాతం మాత్రమే భూహక్కులు కలిగి ఉన్నారు లింగ సమానత్వ సాధనకు కృషి చేయాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ ,డి అండాలు,కే రాజ్యలక్ష్మి,ఎస్ కవిత, డి,హనిమీ.ఎం శోభారాణి, మహిళలు పాల్గొనడం జరిగింది.

## సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం..




ప్రజా గొంతుక పెద్దపల్లి :

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద ఆటో డ్రైవర్స్ మరియు ప్రయాణికులకు సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, కానిస్టేబుల్స్, కుమార్ ఓ.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాసు, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## మిల్లర్లు 2023- 24 వానాకాలం లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని రైస్ మిల్లర్లు,ప్రెసిడెంట్,సెక్రెటరీ సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ వానాకాలం లక్ష్యంపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 -24 వానాకాలం సీజన్లో 80 వేల 864 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి అయిందని,ధాన్యం లక్ష్యం వెంటనే పూర్తి చేయాలని మిల్లరను ఉదేశించి ఆదేశించారు.జిల్లాలో బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతిరోజు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని ఏం రోజా రాణి,సివిల్ సప్లై డిఎం ప్రసాద్,డి.టి శ్రీనివాసు,దేవా,మిల్లు అధ్యకులు బెలిదే వెంకన్న,పజ్జురి జయ హరి,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య లేని నియోజక వర్గంగా తీర్చిదిద్దుతా

**- సొంత నిధులతో నీటి సమస్యను తీర్చుతా**

**- మక్తభూపతిపూర్, వెంకటాపూర్ తాండాలో బోరును వేయిస్తా**

**- మెదక్ నియోజిక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**




మెదక్ ప్రజా గొంతుక న్యూస్:

త్రాగునీటి సమస్య లేని నియోజక వర్గంగా మెదక్ ను తీర్చిదిద్దుతానని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మెదక్ మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిటీసిలు తెల్పిన సమస్యలు విన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ స్పందించి సొంత నిధులతో మంచినీటి సమస్యను తీర్చుతానని ఆయన హామినిచ్చారు.



## మహాశివ రాత్రి ఉత్సవాలకు రావాలి

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం ఏడుపాయల మహాశివ రాత్రి ఉత్సవాలకు రావాలని ఏడుపాయల దేవాలయం ఇ. ఓ. సోమవారం మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారిని కలెక్టరేట్ కార్యాలయం లో ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం.

## మిర్చి మార్కెట్లో జెండా పాట ధరకు కొనుగోలు ధరలకు భారీ వ్యత్యాసం పై చర్య తీసుకోవాలి

**తెలంగాణ రైతు సంఘం ::::**

ఖమ్మం:- ఖమ్మం మిర్చి మార్కెట్లో జెండా పాట ధరకు కొనుగోలు ధరలకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.

సోమవారం తెలంగాణ రైతు సంఘం బృందం ఖమ్మం మిర్చి మార్కెట్ సందర్శించి రైతులు నుంచి కొనుగోలు వివరాలు , ఇతర సమస్యలు తెలుసుకున్నది.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం మిర్చి మార్కెట్లో జెండా పాట ధరకు కొనుగోలు ధరలకు సంబంధం ఉండటం లేదని జెండా పాట 20800 ఉంటే కొనుగోలు 14,15 వేల రూపాయలు వ్యత్యాసం ఉంది అని క్వింటాలకు ఐదు, ఆరు వేల తేడా వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు.

కొందరు రైతులు ఖమ్మం మార్కెట్ కు తీసుకువచ్చిన మిర్చి బస్తాలు 14 వేల రూపాయలు కి వ్యాపారులు కొనుగోలు ధర అన్నటం తో తిరిగి ఇంటికి మిర్చి బస్తాలు తీసుకుని వెళ్ళిపోయారు అని అన్నారు.

ఈ వ్యవసాయ సీజన్లో మిర్చి పంట తెగుళ్ళు, వర్షం ప్రభావం తో దిగుబడి తగ్గింది అని నాణ్యత. పేరుతో రైతులకు ధర కోత విధిస్తున్నారు అని భారీ వ్యత్యాసం లేకుండా ప్రభుత్వం, జిల్లా మంత్రులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తో మిర్చి రైతులు సమస్యలు ధర వ్యత్యాసం పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు,ఎస్ కె మీరా .వాసిరెడ్డి ప్రసాద్, బండి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెరకు మల్లి కుటుంబ రావు, బాణాల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, నాగ సులోచన, ఎస్ కె బాబు రైతులు పాల్గొన్నారు..

## పౌర సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలి

**-ఈ డిస్టిక్ మేనేజర్ దుర్గారావు**





ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు జనగామ పట్టణంలోని మీసేవ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఈ డిస్టిక్ మేనేజర్ దుర్గారావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారికోసం అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పౌరులకు అందించే సేవలలో ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని కేంద్రాల యజమానులను ఆయన హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా మీసేవ కేంద్రాలలో అధిక దరఖాస్తు రుసుములు వసూలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని ఈ డిస్టిక్ మేనేజర్ కోరారు.

# వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం : చంద్రబాబు

పెనుకొండ : రాయలసీమకు నీళ్లు, పెట్టుబడులు, ఉద్యోగాలపైనే దృష్టి పెట్టామన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.18 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి కియా పరిశ్రమను తీసుకొచ్చామని.. ఇప్పుడు ఎకరా 2 కోట్లు ఉంది, మనం ఉంటే ఎకరా 5 కోట్లు అయ్యేదని ఆయన అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో నేడు జరిగిన టీడీపీ 'రా కదలి రా' బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తన మీద నమ్మకంతో కియా పరిశ్రమ పెనుకొండకు వచ్చిందన్నారు. ఐదేళ్లలో కియా పరిశ్రమను తెచ్చాం%ా%.పదేళ్లు టీడీపీ అధికారంలో ఉంటే మరిన్ని పరిశ్రమలు వచ్చేవన్నారు. రాజశేఖర్ రెడ్డి హాయంలో లేపాక్షి నాలెడ్జ్ సిటీ , స్పైన్స్ సిటీ వచ్చిన ఒక్కరికీ ఉద్యోగాలు రాలేదని విమర్శించారు. నాలెడ్జ్ హబ్ లో జగన్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు.

సీఎం జగన్ ఈ రాష్ట్రాన్ని తన తాత జాగీర్ అనుకున్నారా అని చంద్రబాబు ప్రశ్నించారు. సిద్ధం సభకు వచ్చిన సీఎం జగన్ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు మీద కూడా మాట్లాడలేదన్నారు. టీడీపీ-జనసేన కలయిక ఒక పాశుపతాస్త్రమని.. అన్నారు. సీఎం జగన్ ఓడిపోవడానికి సిద్ధమని.. రాబోయే ఎన్నికల్లో గెలిచేది టీడీపీ- జనసేన కూటమి అని టీడీపీ అధినేత చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో పింఛన్ విధానం ప్రారంభించింది ఎవరో నన్ను విమర్శించే వారికి తెలుసా అంటూ ప్రశ్నించారు. తాము కూడా ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇస్తామన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3వేలు ఇస్తామని.. వాలంటీర్ల ఉద్యోగాలను తీసేయమని%ా% వాలంటీర్లు వ్యవస్థ ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు.వాలంటీర్లు వైసీపీ దొంగలకు పనిచేయొద్దన్నారు. రాయలసీమలో ముఠా నాయకులను అణిచివేసింది తెలుగుదేశం పార్టేనని ఆయన అన్నారు. రాజకీయ రౌడీలు నాకు లెక్క కాదు.. టీడీపీ కార్యకర్తలను వేధించే వాళ్లకు ఖబడ్దార్%ా% దెబ్బకి%ా% దెబ్బ, మంచికి%ా% మంచి అంటూ హెచ్చరించారు. మేము ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేలపై చంద్రబాబు చురకలుసత్యసాయి జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలపై చంద్రబాబు చురకలు అంటించారు. చంద్రబాబు మాట్లాడుతూ.. "పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ అనంతపురం ఎంపీ అభ్యర్థిగా ట్రాన్స్‌ఫర్ అయ్యాడు కళ్యాణదుర్గాన్ని సర్వం దోచుకున్న మంత్రి ఉషశ్రీ ఇప్పుడు పెనుకొండకు వచ్చింది.. పెనుకొండకు శంకరనారాయణ పోయినా%ా% ఆయన కంటే భయంకరమైన ఉషశ్రీ ఇక్కడికి వచ్చింది. దౌర్జన్యాలు, దోపిడీల్లో రాప్తాడు ఎమ్మెల్యే తోపు. నా దగ్గర అన్ని లెక్కలు ఉన్నాయి నీ అకౌంట్ సెటిల్ చేస్తా తోపు. ధర్మవరాన్ని పీడిస్తున్న కేటుగాడు కేతిరెడ్డి. సోషల్ మీడియాలో పేపర్ టైగర్ కేతిరెడ్డి. జిల్లాలోనే అత్యంత అవినీతిపరుడు కదిరి ఎమ్మెల్యే%ా% ఆయనకు సీటు కూడా పోయింది. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దికుంట అవినీతి పుట్ట%ా% పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సీటు కూడా డౌటే. మడకశిరకు పట్టిన రోగం ఎమ్మెల్యే తిప్పేస్వామి%ా%. తిప్పేస్వామి సీటు కూడా చినిగిపోయింది." అని టీడీపీ అధినేత అన్నారు.



